# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | ఆదివారం, 21 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 282 | పేజీలు 10 | వెల : 6/-


# మెదక్ జిల్లా ఇందిరమ్మ అడ్డా...

## నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించండి

- మెదక్‌రోడ్ షోలో సీఎం రేవంత్‌రెడ్డి
- కారు కారానాకు పోయింది.. తుక్కు కింద తూకానికి అమ్మాల్సిందే
- ఢిల్లీ మోదీ, గజ్వేల్ కేడీలిద్దరూ ప్రజలను వంచించారు
- పంద్రాగస్టుకు రూ.రెండు లక్షల రుణమాఫీ, వచ్చే సీజను నుంచి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తాం
- ఏడుపాయల దుర్గమ్మ, మెదక్ చర్చి సాక్షిగా చెబుతున్నా..
- 14 ఎంపీ సీట్లు గెలిచిఢిల్లీకి బహుమతి ఇస్తాం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై ఘాటుగా స్పందించారు. మెదక్ జిల్లా ఇందిరమ్మ అడ్డా అని.. నీలం మధు ముదిరాజ్ ను గెలిపించాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మెదక్ స్థానానికి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి రిటర్నింగ్ కార్యాలయాల వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో సీఎం స్వయంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే రోహిత్ నేతృత్వంలో జరిగిందన్నారు. మెదక్ గడ్డ మీద అసెంబ్లీ ఎన్నికల్లో రోహిత్ ను గెలిపించామన్నారు. బలహీన వర్గాలు బిడ్డను గెలిపించేందుకు తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులను చూస్తే ఉత్సాహంగా ఉందన్నారు. మెదక్ గడ్డ మీద ఇందిరమ్మను గెలిపిస్తే ప్రధాని అయ్యాక పరిశ్రమలు తీసుకువచ్చిందన్నారు. దేశం నలుమూలలా నుంచి కార్మికులు, ఉద్యోగులు వచ్చి ఉపాధి పొందుతున్నారన్నారు. మెదక్ పార్లమెంట్ 1999 నుంచి నేటి వరకు బీఆర్ఎస్ చేతిలో ఉందన్నారు. ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప బీజేపీ, బీఆర్ఎస్ లు ఏమీ తేలేరన్నారు. 2014 నుంచి 2024 వరకు బీఆర్ఎస్ పరిశ్రమలు తెచ్చిందా అని అడిగారు. దుబ్బాకను మోడీ ద్వారా ఏమి అభివృద్ధి చేశావో రఘునందన్ రావు చెప్పాలన్నారు. దుబ్బాక లో ఓడిపోయిన రఘునందన్ రావు మెదక్ లో ఎంపీ అవుతారా అని అన్నారు. పద్మశాలీల మీద జీఎస్టీ తెచ్చి చేనేత పరిశ్రమను దెబ్బతీసింద్రన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు మెదక్ కు ఎన్ని పరిశ్రమల్ని తెచ్చారు.. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ లు తోడు దొంగలన్నారు. ఇందిరమ్మ మెదక్ పార్లమెంటు సభ్యురాలిగానే నెలకొరిగారన్నారు. మోడీ ప్రధానిగా, కేసీఆర్ సీఎం గా నయా పైసా ఇవ్వలేదన్నారు.కారు కర్మాణకు పోయింది.. తుక్కుకింద అమ్మాల్సిందే నన్నారు. గజ్వేల్ దగ్గర పాత సమన్లు కొంటా అని తిరుగుతున్నారన్నారు. కాంగ్రెస్ ఖాళీ అయింది అంటున్నాడు.. ఎక్కడ ఖాళీ అయ్యిందో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ను ఖాళీ చేయాలని.. టచ్ చేసి చూడు మాడి మసై పోతావ్ అన్నారు. నేను జైపాల్ రెడ్డి, జానారెడ్డిని కాదు.. బట్టలూడదీసి రోడ్డుపై తిప్పుతానన్నారు. మోడీ, కేసీఆర్ ఒక్కటే నన్నారు. అడబిడ్డలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ప్రభుత్వాన్ని పడగొడితే అడబిడ్డలు చూస్తూ ఊరుకోరన్నారు. 10లక్షల రూపాయలు ఆరోగ్య శ్రీ కింద ఇస్తున్నామన్నారు. కోట్లాది మంది పేదలకు వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. మహిళలకు రూ.500 లకే సిలిండర్ ఇస్తున్నామన్నారు. నరేంద్ర మోడీ, కేసీఆర్ కలిసి 400 ఉన్న సిలిండర్ ను రూ.1200 చేశారన్నారు. కాంగ్రెస్ ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారు ..అప్రమత్తంగా ఉండాలన్నారు. పార్టీ అనుమతితో 200 యూనిట్లు పేదలకు ఫ్రీ కరెంట్ ఇస్తున్నామన్నారు. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు 25 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చారన్నారు. డబ్బా ఇల్లు వద్దు.. డబుల్ బెడ్రూం ఇల్లు ముద్దు అని కేసీఆర్ అన్నారు.. ఎన్ని ఇచ్చారో చెప్పాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి పేదల ఇళ్ల కోసం 4 లక్షల కోట్లు ఖర్చు చేయబోతున్నామన్నారు. పంద్రాగస్టు లోపల రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. దుర్గమ్మ సాక్షిగా, యేసయ్య ఆశీర్వాదంతో చెబుతున్న.. వచ్చే పంట నుంచి రూ.500 బోనస్ ఇస్తామన్నారు. ఇప్పటికే ఐదు గ్యారెంటీలు అమలుచేశామన్నారు. పదేండ్లు ఇందిరమ్మ రాజ్యం ఉంటదన్నారు. మోడీ పదేండ్లు 20కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారన్నారు. రైతులను చంపిన బీజేపీని బొంద పెట్టాలన్నారు. మోడీ సర్కార్‌ను గద్దెదించాలన్నారు.



మిగతా 10లో..

## 2200 ఎకరాల్లో పంట నష్టం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో గత రెండురోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్ల వానల వలన నారా య ణపేట, కామారెడ్డి, నిజామాబాద్, నాగర్ కర్నూల్, యాదాద్రి, సిద్దిపేట జిల్లాలలో పంటనష్టం జరిగినట్లు ప్రాథమిక నివేది కలు అందాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దాదాపు 2200 ఎకరాల వరకు వరి, మొక్కజొన్న, ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా అంచనా వేసినట్లు పేర్కొన్నారు. పంటనష్టం సంభవించిన ప్రాంతాలను వెంటనే సందర్శించి పూర్తిస్థాయి రైతువారీ పంటనష్టం వివరాలు సేకరించాలని వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. అంతేకాకుండా వరిపంట కోతలు ఊపందుకున్న నేపథ్యంలో వచ్చే రెండు, మూడు వారాలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇలాంటి అకాలవర్షాలు సంభవించే సందర్భంలో పంటనష్టాన్ని తగ్గించే విధంగా ముందుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో రైతులకు సూచించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో సంబంధిత జిల్లాస్థాయి అధికారులు సమన్వయం చేసుకుంటూ.. మార్కెట్లకు, సెంటర్లకు వచ్చిన వరి ధాన్యం. ఇతర పంటలు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ఇప్పటికే 2 లక్షలకుపైగా టార్పలిన్ కవర్లను రైతులకు అందుబాటులో ఉంచినట్లు మంత్రి తుమ్మల తెలిపారు.

# నాగార్జున సాగర్‌లో అత్యవసర పంపింగ్



**నగర తాగునీటి అవసరాల దృష్ట్యా చర్యలు**

**ఏడేండ్ల తర్వాత పంపింగ్‌ను ప్రారంభించిన జలమండలి ఎండీ**

**అవసరమైతే రెండు రిజర్వాయర్ల నుంచి ఎమర్జెన్సీ పంపింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ నగర తాగునీటి అవసరాల దృష్ట్యా నాగార్జున సాగర్‌లో ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభించి నట్టు జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. సాగర్ జలాశయంలో ఎమర్జెన్సీ పంపింగ్ శనివారం ప్రారంభమైంది. నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరుకోవ డంతో ఈ ప్రభావం హైదరాబాద్ తాగునీటి మీద పడకుండా ఉండేందుకు ఏడేండ్ల తర్వాత అత్యవసర పంపింగ్ ప్రారంభించారు. 10 పంపులను ఉన్నతాధికారుల సమక్షంలో ఎండీ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. అవసరమైతే రెండో దశ అత్యవసర పంపింగ్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. నీటిలో తేలియాడే సబ్ మెర్సబుల్ పంపుల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. వచ్చే నెల 15 నుంచి ఎల్లంపల్లి జలాశయంలో అత్యవసర పంపింగ్ ప్రారంభిస్తామని వివరించారు. హిమాయత్‌సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరు జలాశయాల్లో పుష్కలంగా నీరుందని, హైదరాబాద్ లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేశారు. అవసరమైతే రెండు రిజర్వాయర్ల నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా తాగునీరు అందించడానికి జలమండలి సిద్ధంగా ఉందన్నారు. జనం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నాగార్జు న సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 508 అడుగులకు చేరిందన్నారు. ఓఆర్ఆర్ వరకు విస్తరించిన హైదరాబాద్ మహానగర వాసుల తాగునీటి అవసరాల కోసం జలమండలి నాగార్జున సాగర్ జలాశయం, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్ %-% 1, 2, 3ల ద్వారా రోజుకి 270 ఎంజీడీల నీటిని తరలిస్తోందని

మిగతా 10లో..

# తొలి దశలో మాదే గెలుపు..



న్యూఢిల్లీ : ఉత్తర్ ప్రదేశ్‌లో శుక్రవారం జరిగిన తొలి దశ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్-సమాజ్‌వాది(ఎస్‌పి) కూటమి తుడిచి పెట్టుకు పోయిందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌ను యువరాజులుగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలోని సహరన్‌పూర్, బిజ్నోర్, కైరానా, ముజఫర్‌నగర్, నగీన(రిజర్డ్), మొరాదాబాద్, రాంపూర్, పిలిభిత్ సీట్లలో శుక్రవారం పోలింగ్ జరిగింది. కాగా..అంతకుముందు మీరట్‌లో జరిగిన ఒక ఎన్నికల ప్రచార సభలో అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వాతావరణం మారిపోయిందని, తొలి దశ పోలింగ్‌లో ప్రజలు బిజెపిని తరిస్కరించారని చెప్పారు.

కాగా..మధుర నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీచేస్తున్న సిట్టింగ్ ఎంపి హేమమాలిని తరఫున బృందావనంలో ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా ప్రసంగిస్తూ రూ. 12 లక్షల కోట్ల కుంభకోణాలు, అవినీతికి పాల్పడిన కాంగ్రెస్, ఎస్‌పి ఒకవైపు, 23 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, ప్రధాన మంత్రిగా పనిచేసినప్పటికీ ఒక్కపైసా అవినీతి మరక అంటని నరేంద్ర మోడీ మరో వైపు ఉన్నారని చెప్పారు. ఇప్పుడు రెండు శిబిరాలు ఉన్నాయని, పేద కుటుంబంలో జన్మించిన నరేంద్ర మోడీ ఒకవైపు, సంపన్న కుటుంబంలో జన్మించిన రాహుల్ గాంధీ మరో వైపు ఉన్నారని, ఆ ఇద్దరిలో ఒకరిని ప్రజలే ఎంచుకోవాలని అమిత్ షా పిలుపునిచ్చారు. 2017లో ఇద్దరు యువరాజులు కలిసి పోటీ చేశారని, మళ్లీ 2024లో కూడా కలిశారని, ఉత్తర్ ప్రదేశ్‌లో అత్యధిక సీట్లను బిజెపి గెలుచుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం పూర్తి చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుదని ఆయన చెప్పారు. అలాగే కశ్మీరులో 370 అధికరణ రద్దు కూడా ఆయన ఘనతేనని చెప్పారు. మధురతోపాటు అమ్రోహా, మీరట్, బాగ్‌పట్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, బులంద్‌షహార్, అలీగఢ్ సీట్లకు రెండవ దశ కింద ఏప్రిల్ 26న పోలింగ్ జరగనున్నది.

## అహంకారంతోనే బిఆర్ఎస్ ఓటమి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గులాబీ దళపతి కెసిఆర్ కోట రీ.. అప్పటి మంత్రుల వ్యవహారశైలి.. ఎంఎల్ఎల కేంద్రంగా రాజకీయాలు నడపడం.. ముఖ్యమంత్రి దగ్గర నుండి ఎంఎల్ఎల వరకు అధికారాన్ని చూసి అహంకారపూరితంగా వ్యవహరించడం తదితర కారణాలతో అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘోరంగా ఓటమి పాలైందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అధిష్ఠానం తీరుపై తీవ్రస్థాయిలో అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పార్టీ ఘోర ఓటమికి స్థానిక నాయకత్వమే కారణమని ఆరోపించారు. ఎన్నికలను ఎదుర్కోలేని నేతలకే మరోమారు అభ్యర్థులుగా నిలబెట్టడంతో ఎన్నికల్లో విఫలమయ్యామని వ్యాఖ్యానించారు. పదేళ్ళు అధికారంలో ఉండటం.. ఎంఎల్ఎలు నియంతల్లా వ్యవహరించడం.. అహంకారంగా మాట్లాడటంతో జనం పార్టీకి దూరమయ్యారని గుర్తుచేశారు. అధిష్ఠానంపై విశ్వాసం, నమ్మకం లేకనే నేతలు బిఆర్ఎస్‌ను వీడుతున్నారని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలల ముందు నుండి అపాయింట్‌మెంట్ అడిగినా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తనకు అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. కెసిఆర్ కోటరీతోనే పనిచేయించడం.. జగదీష్‌రెడ్డి లాంటి నేతలకు బాధ్యతలు అప్పగించి పనిచేయించడం మూలంగానే పార్టీ ఈ దుస్థితికి వచ్చిందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తమ అమిత్ పోటీ చేయాలనుకున్నా కొందరు నేతలు వ్యవహరించిన తీరుతోనే పోటీ నుండి తప్పుకున్నట్లు ప్రకటించారు. కెసిఆర్ దక్షిణ తెలంగాణను పట్టించుకోలేదని, ఎస్ఎల్‌బిసి, బ్రహ్మణవెల్లెంల వంటి పెండింగ్ ప్రాజెక్టులను ఏమాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. తాను ఎంపి అయినప్పుడు లాగులు వేసుకొని తిరిగేవాళ్ళు తననే విమర్శిస్తారా? అంటూ ప్రశ్నించారు. పార్టీ మారిన ఎంఎల్‌సిలపై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ నేతలు కోరారని, న్యాయసమీక్ష చేసి చట్టబద్ధంగా వ్యవహరిస్తానని చెప్పారు. ఎవరి దయాదాక్షిణ్యాలతో తనకు పదవులు రాలేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమికి సొంత నేతలే కారణమని, ఇప్పటికైనా పునఃసమీక్షించుకోవాలని సూచించారు.

మిగతా 10లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
21-04-2024


## వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి సారూ..



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చర్మెడ గ్రామంలో అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా అకాల వర్షాలు అన్నదాతలను ఆందోళన గురిచేస్తున్నాయని ఇన్ని కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# పండంటి ఆరోగ్యానికి 'చిరు' సంకల్పం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

చిరుధాన్యాలను విస్తృతంగా వినియోగిస్తేనే సాగు విస్తరిస్తుంది. , అన్నదాతలకు ప్రోత్సాహం లభిస్తుంది. , చిరుధాన్యాల సాగు, ఉత్పత్తి, ఎగుమతుల్లో ముందంజలో ఉన్న భారత్‌- దేశంలో చిరుధాన్యాలను రోజువారీ ఆహారంలో భాగం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతోంది. దేశంలో పోషకాహార, సూక్ష్మపోషకాల లోపాలు, జీవనశైలిలో మార్పులు పలురకాల అనారోగ్యాలకు దారితీస్తున్నాయి. , నిత్యజీవితంలో రోజువారీ ఆహారంలో భాగంగా చిరుధాన్యాలను వినియోగించడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చు. , చిరుధాన్యాలు సులభంగా జీర్ణమవుతాయి. , ప్రొటీన్, యాంటీఆక్సిడెంట్లు, డైటరీ ఫైబర్, ఐరన్, మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. , శరీర బరువును నియంత్రించడం, హెమోగ్లోబిన్ స్థాయులను మెరుగుపరచడం, ఇనుము లోపాన్ని తగ్గించడంతో పాటు రక్తహీనత, మధుమేహం, హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, వ్యాధుల నివారణకు అవి సహాయ పడతాయని తేలింది. , చిరుధాన్యాలకు బహుళ ప్రయోజనాలు ఉన్నట్లు గుర్తించడంతో వాటికి అంతకంతకూ ఆదరణ పెరుగుతోంది. , వాతావరణ మార్పులు అనేక దేశాల్లో వ్యవసాయ ఉత్పత్తులు, ఆహార భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అస్థిర వర్షపాతం, కరవుల వల్ల పంటల దిగుబడులు తగ్గిపోతున్నాయి. , ఈ తరుణంలో చిరుధాన్యాలు వినియోగదారుడికి మాత్రమే కాకుండా- సాగుపరంగా రైతులకు, పర్యావరణానికి కూడా అనుకూలమైనవిగా గుర్తింపు పొందాయి. , నీటి పారుదల ప్రాంతాలే కాకుండా మెట్ట, కొండ ప్రాంతాల్లోనూ ఇవి సాగవుతాయి. , భిన్న వాతావరణ పరిస్థితులను, కరవును కూడా తట్టుకోగలవు. , తక్కువ నీటి అవసరాలు కలిగి ఉంటాయి. , తెగుళ్ల సమస్య కూడా తక్కువే. , చిరుధాన్యాల ప్రాధాన్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం వినియోగాన్ని పెంచేందుకు పలు పథకాలకు శ్రీకారం చుట్టింది. , ఐక్యరాజ్యసమితి 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడంతో వాటికి విశేష ప్రాధాన్యం లభించింది.

### అన్ని వర్గాలకు అందుబాటులో...

దేశ సేద్య రంగంలో రోజురోజుకు విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. , 60వ దశకంలో విజయవంతమైన హరిత విప్లవం నేపథ్యంలో భారత్ ఎన్నో మైలురాళ్లు అధిగమించింది. ప్రధాన ఆహార పంటలైన వరి, గోధుమ, పప్పులు, పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించింది. ఇదే క్రమంలో వ్యవసాయంలో విప్లవాత్మక ఆవిష్కరణలు, కొత్త సాంకేతికతలు అమలు చేయడం ద్వారా గణనీయమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. చిరుధాన్యాల ఆవశ్యకత దృష్ట్యా దేశవ్యాప్తంగా జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, వరిగెలు, ఊదలు, అరికెల సాగు విస్తీర్ణం పెంచి దేశ జనాభాకు పోషకాహారాన్ని అందించే దిశగా అడుగులు వేస్తోంది. కేంద్రం నిర్దేశాలకు అనుగుణంగా వివిధ పరిశోధక సంస్థలు దేశవ్యాప్తంగా 220 రకాల వంగడాలను సిద్ధం చేసి 5.8లక్షల టన్నుల విత్తనాలను పంపిణీ చేశాయి. , వీటివల్ల హెక్టారుకు ఏడు నుంచి ఎనిమిది టన్నుల మేర దిగుబడులు వచ్చే అవకాశముంది. రాబోయే అయిదేళ్లలో అధిక దిగుబడులు ఇచ్చే బ్రీడర్, ఫౌండేషన్ విత్తనాల పరిశోధనల్ని విస్తృతం చేసి రైతులకు అందించాలని కేంద్రం నిర్ణయించింది. , సాగు పెంపుదలతో పాటు చిరుధాన్యాలను అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. , చిరుధాన్యాల ధరలు అధికంగా ఉండటంతో వాటిని మార్కెట్లో కొనలేని పరిస్థితి నెలకొంది. మిల్లెట్ హబ్‌లు వంటివాటిని ఏర్పాటు చేయాలని కేంద్రం అన్ని రాష్ట్రాలకు పిలుపిచ్చింది.



సైనిక బలగాలకు చిరుధాన్యాల ఆహారాన్ని అందిస్తోంది. కేంద్రీయ పోలీస్ కల్యాణ్ భండార్, క్యాంపస్‌లలోని కిరాణా దుకాణాల్లోనూ వాటిని అందుబాటులోకి తెచ్చింది. , దీంతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఏపీ వంటి రాష్ట్రాలు అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు గిరిజన ప్రాంతాల్లో చిరుధాన్యాలను పౌష్టికాహారంగా అందిస్తున్నాయి.

### మరింత పెంచేలా...

చిరుధాన్యాల సాగు, వినియోగం దేశవ్యాప్తంగా విస్తృతం కావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బృహత్తర చర్యలు చేపట్టాలి. నాణ్యమైన ఉత్పత్తులు, వాటికి విలువ జోడింపు, మార్కెటింగ్ వంటివాటిని బలోపేతం చేయాలి. రైతులకు మార్కెటింగ్ సదుపాయాలను పెంచడం తప్పనిసరి. మద్దతు ధరలను ప్రకటించి ప్రభుత్వాలే అన్నదాతల నుంచి తృణ ధాన్యాలను కొనుగోలు చేయడంతోపాటు వాటిని ఇంటింటా అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేయాలి. చిరుధాన్యాల ప్రాధాన్యంపై ప్రజలను చైతన్యపరచేందుకు కార్యక్రమాలు, ప్రదర్శనలు, సెమినార్లు, వెబ్‌నార్లు, వర్క్‌షాపులు నిర్వహిం చాలి. చిరుధాన్యాల ధరలను నియంత్రించడం చాలా అవసరం. ప్రస్తుతం బియ్యం, గోధుమల కంటే సిరిధాన్యాల ధరలు బహిరంగ మార్కెట్లో ఎక్కువగా ఉన్నాయి. , రేషన్ దుకాణాల ద్వారా చిరుధాన్యాల పంపిణీ పేద వర్గాలకు మేలు చేస్తుంది. ఇతరత్రా విక్రయ కేంద్రాలనూ ఏర్పాటు చేసి అం దించడం వల్ల మధ్యతరగతి, ఉన్నత వర్గాల్లోనూ చిరుధాన్యాల వాడకం పెరుగుతుంది. స్వయంసహాయక సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు ఉత్పత్తి సంఘాలు, మార్కెట్ యార్డుల్లోనూ విక్రయాలు జరగాలి. , చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్యపరంగా కలిగే ప్రయోజనాలపై రేషన్ కార్డు లబ్ధిదారులతోపాటు అన్నివర్గాల ప్రజలకూ అవగాహన కల్పించాలి.

## ఎంపీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా శనివారం గాలి అనిల్ కుమార్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. నామినేషన్ కార్యక్రమంలో మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, హనుమంత్ షిండే, క్రాంతి కిరణ్, నాయకులు, పాల్గొన్నారు.

## పోతంగల్, కోటగిరి, రుద్రూర్, మండలాలలో బారాస నాయకుల రోడ్ షో..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్, కోటగిరి ,రుద్రూర్, మండల కేంద్రాలలో మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారాస పరిపాలించిన పదేళ్ల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ, పథకాలను వివరిస్తూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బారాస బలపరిచిన అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించి, కెసిఆర్ కు బహుమతిగా పంపాలని ఆయన ఓటర్ మహాశయులను విజ్ఞప్తి చేశారు. బారసా చేపట్టిన రోడ్ షోలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బారాస జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ తో పాటు బారాస బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ పోచారం భాస్కర్ రెడ్డి, తో పాటు తదితర బారాస నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం జాకోర సొసైటీ ప్రెసిడెంట్ బర్దావత్ దశరథ్ అన్న కూతురు వివాహ వేడుకల్లో శనివారం పాల్గొన్న ఉమ్మడి రాష్ట్ర మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు , దామరంచ సొసైటీ ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి ,మైనార్టీ నాయకులు ఎగ్ బాల్ గ,మాజీ ఎంపీపీ భద్య నాయక్ , డిసిసి డెలిగేట్ గంగ ప్రసాద్ , చందదత్తు , మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్ ,మోహినొద్దీన్ ,గంగప్ప , భాస్కర్ , హన్మగౌడ్ ,నరెడ్ల సాయిలు ,బషీర్ ,శంకర్ ,ముజీబ్ ,బాన్సువాడ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్, తదితరులు, పాల్గొన్నారు.



## శిశువికాసానికి నవచేతన...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఏ దేశంలోనైనా ఖండమేదైనా3 ఫుల్ స్టాప్ ప్రజారోగ్యమే జాతి సౌభాగ్యం. , ఆ లక్ష్య సాధనలో భాగంగా మాతాశిశువుల్ని, తల్లి కడుపులో బిడ్డల్ని సైతం కంటికి రెప్పలా సంరక్షించడం ప్రజాప్రభుత్వాల విధ్యుక్తధర్మం. సంక్షేమ చర్యలెన్నో చేపడుతున్నామని పాలకులు చాటుకుంటున్నా, దశాబ్దాల తరబడి దేశీయంగా పేదరికం పొత్తిళ్లలో బంగారుబాల్యం కమిలిపోతోంది. నవజాత శిశువులు, రేపటిపౌరుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు బాధ్యతాయుతంగా కృషిసల్పడంలో వ్యవస్థాగత వైఫల్యం బాలభారతాన్ని కృశింపజేస్తోంది. దేశభవిత గిడసబారుతోందన్న విమర్శల నేపథ్యంలో కేంద్రం తాజాగా ఎన్నదగ్గ చొరవ కనబరచింది. అంగన్‌వాడీల పరిధిలోని మూడేళ్లలోపు పిల్లలు ఆడుతూ పాడుతూ అభ్యసన సామర్థ్యం సంతరించుకోవడానికి వీలుగా 'నవచేతన' పేరిట సరికొత్త పాఠ్యప్రణాళికను సిద్ధంచేసింది. , పసిపిల్లల్లో సాధారణంగా గ్రహణశక్తి అధికంగా ఉంటుంది. , నూతనంగా కనిపించే ఏదైనా సరే వారిలో ఉత్సుకత రేకెత్తిస్తుంది. , చూస్తూ తెలుసుకోవడం, చేస్తూ నేర్చుకోవడంలో3 ఫుల్ స్టాప్ పసికందుల తరవాతే మరెవరైనా! , తొలి మూడేళ్లలోనే శిశువుల మెదడు 75శాతం దాకా అభివృద్ధి చెందుతుందంటారు. అందుకే అప్పుడే పుట్టిన బిడ్డనుంచి మూడేళ్ల పిల్లల దాకా రకరకాల పనులు చేస్తూ ప్రపంచాన్ని తెలుసుకోవడం కోసం 'నవచేతన'ను లక్షించారు. వివిధ మంత్రిత్వశాఖలు, ఎన్‌సీఈఆర్‌టీ (జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి), దిల్లీ విశ్వవిద్యాలయం3 ఫుల్ స్టాప్ ఇలా భిన్న నేపథ్యాల ప్రతినిధులతో కూడిన కమిటీ క్రియాశీల పాఠ్యప్రణాళికను రూపొందించింది. దాని ప్రాతిపదికన పిల్లలకు రంగులు, ధ్వనులు, వాసనలను పరిచయం చేస్తారు. , బొమ్మలతో ఆటలు నేర్పుతారు. వీటన్నింటికీ సంబంధించి 14లక్షల అంగన్‌వాడీల్లో సిబ్బందికి శిక్షణ ఇస్తామంటున్నారు. పిల్లలు చురుగ్గా నేర్చుకుని మెరుగ్గా రాణించేలా ప్రణాళికను సిద్ధం చేయడం ఒకెత్తు, పకడ్బందీ కార్యాచరణ మరొకెత్తు. , పిల్లల్లో జ్ఞానవికాస కృషిలో అత్యంత కీలక భూమిక పోషించాల్సిన అంగన్‌వాడీ సిబ్బంది అందుకు ఏ మేరకు సిద్ధంగా ఉన్నారన్నది గడ్డుప్రశ్న. అధికారిక గణాంకాల ప్రకారం సుమారు 10కోట్లమంది పిల్లలు, బాలింతలు, చూలింతలకు అంగన్‌వాడీ కేంద్రాలు పోషకాహారం పంపిణీ చేస్తున్నాయి. , వాటిలో సుమారు 13.48లక్షల మంది కార్యకర్తలు, 10లక్షల మందికి పైగా సహాయకులు విధులు నిర్వర్తిస్తున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. , సిబ్బంది ఖాళీలు, పోషకాహార పంపిణీలో అవకతవకలు, పర్యవేక్షణ లోపాలు స్త్రీ శిశు సంక్షేమ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నాయి. , లెక్కకు మిక్కిలి అంగన్‌వాడీలు- స్థానిక పెత్తందారులు, అధికార సిబ్బంది అవినీతి కేంద్రాలుగా భ్రష్టుపడుతున్నాయి. , నిర్దిష్ట పరిమాణాల్లో బియ్యం, పప్పు, నూనెలతో తయారైన పౌష్టికాహారం, గుడ్లు, పాలకు ఎందరో లబ్ధిదారులు నోచుకోవడం లేదన్న విమర్శలు ముమ్మరిస్తున్నాయి. , ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర వంటిచోట్ల కడుపునిండా తిండికి నోచుకోని పిల్లల రూపేణా డొక్కలెండుతున్న బాల్యం తీవ్రంగా కలవరపరుస్తోంది. , ఎన్నో సమస్యలకు నెలవులుగా పరువు మాయడమే కాదు- ఏపీలోని అంగన్‌వాడీల సిబ్బంది జగన్ సర్కారు వాగ్దానభంగానికి, వంచనకు పాల్పడిందంటూ రగిలిపోతోంది. , వేతనాల పెంపుదల కోరి ఉద్యమించినవారిలో 70వేల మంది ఉపాధిపై జగన్మాయ ప్రభుత్వం వేటువేసింది. , పూట గడవడమే కష్టంగా ఉందని ఆక్రందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకిప్పుడు జీతాలూ లేవు, టీఏ డీఏలు గ్యాస్ బిల్లులు ఇతరత్రా బకాయిల చెల్లింపులూ లేవు! , అంగన్‌వాడీ కేంద్రాల పని తీరు, రాష్ట్రాలవారీగా వాటి సిబ్బంది లేవనెత్తుతున్న సమస్యల పరిష్కరణపై దృష్టి సారించకుండా కేంద్రప్రభుత్వ నూతన చొరవ ఫలించే వీల్లేదు. , క్షేత్రస్థాయి స్థితిగతుల్ని చక్కదిద్దకుండా కొత్త ప్రయోగాలేవీ సఫలమయ్యే అవకాశం లేనే లేదు. , మూడేళ్ల లోపు పిల్లల్లో నవచేతనను రగిలించాలని అభిలషిస్తున్న కేంద్రమే- అంగన్‌వాడీలను గాడిన పెట్టి, అన్నిందాలా పరిపుష్టీకరించి, జవాబుదారీతనం మప్పాలి. , అప్పుడే దేశంలో బాల్యానికి, మాతృత్వానికి సరైన భరోసా దక్కుతుంది!

## కొనసాగుతున్న అభయాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని తాడ్కోలు శివారు, కేసీఆర్ నగర్, పీఎస్ఆర్ కాలనీ, టు బిహెచ్కె కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామిలత స్థిర నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 19న ప్రారంభమైన విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు మూడు రోజులపాటు 21 వరకు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం ధర్మకర్త పోచారం శంభు రెడ్డి ఆర్థిక సౌజన్యంతో విగ్రహాలు తెప్పించి ,హనుమత్ ఉపాసకులు జపాల చంద్రశేఖర్ శర్మ పంతుల బృందం మంత్రోచ్చారణమా విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. 19 విగ్రహాలను ఊరేగింపు చేసి జలధివాసం చేపట్టారు. నాచారం ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ మహారాజ్ విచ్చేసి భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. 20వ తేదీన ధాన్య దివాసము, పండ్లు, పుష్ప, దివాసము చేపట్టారు. రెండవ రోజు సైతం యజ్ఞాలు, హెూమాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. 21వ తేదీ ఆదివారం ఉదయం పది గంటల 45 నిమిషాలకు స్థిర విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బురిగారి మహేష్ స్వామి, ఆ రాజు స్వామి, భావన శంకర్, మెడికల్ రాజు, గజ్జల ధనుంజయ్, గంప సాయిలు, తోపాటు కాలనీవాసులు మహిళలు, భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## రామయంపేటలో ఆగని ఎక్స్ప్రెస్ బస్సులు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా రామయంపేట్



మెదక్ జిల్లా రామయంపేట మండలం ఒక్కపటి నియోజకవర్గ కేంద్రమైన రామయంపేట పరిస్థితి దయనీయంగా మారింది. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పట్నంలోకి ఎక్స్ప్రెస్ బస్సులు రాకుండా నేరుగా వెళ్ళిపోతున్నాయి. దీంతో పట్టణవాసులకు ఆర్డినర్ బస్సులు దిక్కయ్యాయి. కామారెడ్డి నిజాంబాద్ బోధన్ ఆర్మూర్ నిర్మల్ అదిలాబాద్ డిపోల నుంచి రామయంపేట మీదుగా హైదరాబాద్ వెళ్లే ఎక్స్ ప్రెస్ బస్సులో బతంలో కూడా బస్టాండ్ లోకి వచ్చేవి. అప్పుడు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగలేదు కానీ రామయంపేట్ నుంచి ఎన్ హెచ్ 44 బైపాస్ అయినప్పటి నుంచి రామయంపేట్ బస్టాండ్ లోకి ఎక్స్ప్రెస్ బస్సులు రాకుండా పోయాయి. ఈ బస్సులు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులు మాట్లాడుతూ కోరుతున్నారు.

## పాకిస్థాన్ క్షిపణి కార్యక్రమాలకు అమెరికా బ్రేక్

**వాషింగ్టన్ :** పాకిస్థాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాల విస్తరణకు అగ్రరాజ్యం అమెరికా అడ్డు తగిలింది. ఈ క్షిపణి కార్యక్రమాల లోసం సాంకేతిక పరికరాలను సరఫరా చేసే చైనా, బెలారస్ కంపెనీలను అమెరికా నిషేధించింది. చైనాకు చెందిన జియాన్ లాంగ్డే టెక్నాలజీ డెవలప్‌మెంట్, టియాంజిన్ క్రియేటివ్ సోర్స్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అండ్ గ్రాన్‌పెక్ట్ కంపెనీ లిమిటెడ్, బెలారస్‌కు చెందిన మిన్‌స్క్‌వీల్ ట్రాక్టర్ ప్లాంట్ మొత్తం ఈ నాలుగు కంపెనీలపై నిషేధం వేటు వేసింది. ఈ కంపెనీలు ప్రమాదకరమైన ఆయుధాలను తయారు చేయడంలో సహాయపడే కార్యకలాపాలలో పూర్తిగా నిమగ్నమై ఉన్నాయని అమెరికా ఆరోపించింది. ఈ కంపెనీలు క్షిపణుల తయారీలో పాకిస్థాన్‌కు సహకరిస్తున్నాయని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ తెలిపారు. ఆందోళన కలిగించే ఇలాంటి కార్యకలాపాలను నిరోధించి ప్రపంచ దేశాలకు ఎలాంటి విస్తరణ కాంక్షలేని తరాన్ని బలోపేతం చేయడానికి అమెరికా ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని



పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు సర్వకాల మిత్రదేశంగా చైనా ఉంటూ పాకిస్థాన్ ప్రతిష్టాత్మక మైన సైనిక ఆధునికీకరణకు ఆయుధాలను, రక్షణ పరికరాలను అందజేస్తోందని ఆరోపించారు. ఈ కంపెనీల్లో ఒకటైన మిన్స్ వీల్ ట్రాక్టర్ ప్లాంట్, పాకిస్థాన్ సుదూర బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాల కోసం ప్రత్యేక వాహన ఛాసిస్‌ను సరఫరా చేసింది.

## రేవంత్ రెడ్డి సభకు తరలి వెళ్లిన నిజాంపేట్ మండల కాంగ్రెస్ శ్రేణులు..

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్



మెదక్ జిల్లా నిజాంపేట మండలం లోగల కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ ఎంపీ నీలం మధు అభ్యర్థి నామినేషన్ ప్రక్రియలో భాగంగా నిజాంపేట మండల కేంద్రం నుంచి శనివారం కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలం మధు నామినేషన్ మద్దతుగా ముఖ్యమంత్రి విచ్చేస్తున్న తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మైనంపల్లి హనుమంతరావు అధ్యక్షతన గెలుపు కృషి చేస్తామని తెలిపారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
21-04-2024



# ఏడుపాయల దుర్గమ్మ,మెదక్ చర్చి సాక్షిగా.. రైతు రుణమాఫీ చేస్తా

### ఆగస్టు 15 లోపు రైతుల రుణమాఫీ సీఎం రేవంత్ రెడ్డి

### 500 బోనసిచ్చి కొనుగోలు చేసే బాధ్యత నాది

### ఇప్పటికే ఇంద్రమ్మ గృహ నిర్మాణ పథకం ప్రారంభించాం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి





మెదక్ జిల్లాలో జరిగిన నీలం మధు నామినేషన్ ప్రక్రియలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఏడుపాయల దుర్గమ్మ, మెదక్ చర్చి సాక్షిగా చెబుతున్నా.. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేసి తీరుతా మని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. ''రాష్ట్రంలో రూ.22,500 కోట్లతో 4.5లక్షల ఇళ్లు నిర్మించాలని ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం ప్రారంభించాం. పేదోడికి సొంత ఇల్లు ఉంటే గౌరవంగా జీవిస్తారు. కాంగ్రెస్‌ను ఓడించి.. ఇచ్చే ఇళ్లను రద్దు చేయాలని దిల్లీలో ఉండే మోదీ, గజ్వేల్‌లో ఉండే కేసీఆర్ కుట్రలు చేస్తున్నారు. పేదవాడి కళ్లలో ఆనందం చూసి ఓర్వలేకపోతున్నారు. వచ్చే వరి పంటను రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసే బాధ్యత నాది. పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోదీ మోసం చేశారు. మీ బ్యాంకు ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామన్నారు.. ఒక్క రూపాయి అయినా వేశారా? దిల్లీలో రైతులను చంపిన భాజపాను బొంద పెట్టాలి. మోదీ, కేసీఆర్ ఏనాడూ మెదక్ ప్రాంతాన్ని పట్టించుకోలేదు. ఈ ప్రాంతానికి కేంద్రం ఏదైనా పరిశ్రమ ఇచ్చిందా? మల్లన్నసాగర్‌లో వేల ఎకరాలు గుంజుకున్నది ఎవరో మనకు తెలియదా? ఆనాడు కలెక్టర్‌గా ఉండి పేదల భూములు గుంజుకున్న వ్యక్తే.. నేడు భారాస అభ్యర్థి. కాంగ్రెస్‌పై చెయ్యి వేస్తే మాడి మసైపోతారు. నేను జైపాల్‌రెడ్డి, జానారెడ్డిని కాదు.. జాగ్రత్తగా ఉండాలి. పదేళ్ల ఇక్కడే ఉంటాం.. ఎవరు వస్తారో రండి. కాంగ్రెస్ కష్టాల్లో ఉన్నప్పుడు మెదక్ ప్రజలు ఇందిరమ్మను గెలిపించారు. ఇందిరాగాంధీ.. హైదరాబాద్‌కు అనేక పరిశ్రమలు కేటాయించారు. బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఇక్రిశాట్‌ను ఇచ్చారు. పేద ముదిరాజ్ బిడ్డకు ఎంపీ టికెట్ ఇచ్చాం.. గెలిపించే బాధ్యత మీదే" అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పలువురు కాంగ్రెస్ నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిజాంపేట బీఆర్ఎస్ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెట్టి దించేస్తాం

### ఎంపీటీసీల పురం మండల అధ్యక్షులు బాల్రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట



మెదక్ జిల్లా నిజాంపేట మండలంలో గల టిఆర్ఎస్ పార్టీని మోసం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన నిజాంపేట ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవన్ రెడ్డి ఎంతో నమ్మకంతో పదవిని కట్టబెడితే ఎంపీపీ దేశటి సిద్ధ రాములు పదవికి అన్యాయం చేస్తూ నమ్మిన వారికి ద్రోహం చేస్తూ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడాని తీవ్రంగా విమర్శించారు. ఎంపీటీసీల పురం మండల అధ్యక్షులు బాల్రెడ్డి మాట్లాడుతూ 15 రోజుల్లో అవిశ్వాస తీర్మానం పెట్టి 10 నుంచి దించేస్తామని నిజాంపేటలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి చెప్పారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి నమ్మి పదవి ఇస్తే నేడు వెన్నుపోటు పొడిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు త్వరలోనే ఎంపీపీని పద నుంచి దించుతామని హెచ్చరించారు

## తిరుపతి రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామంపేట

మెదక్ జిల్లా రామయంపేట మండలం సుతార్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కంటరెడ్డి తిరుపతిరెడ్డి పర్యటించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గ్రామంలోని ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇప్పుడు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి గెలిపించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం సూచించారు.

## అబ్దుల్లాపూర్‌మెట్ మండల సర్వసభ్య సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం అబ్దుల్లాపూర్మెట్ ఎంపిపి బుర్ర రేఖ మహేందర్ గౌడ్ అధ్యక్షతన శనివారం హయత్ నగర్ లోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అబ్దుల్లా పూర్ మెట్టు మండలానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బింగి దేవదాస్ గౌడ్, ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీటీసీ లు భిమగౌని భాస్కర్ గౌడ్,కేశెట్టి వెంకటేష్,బాల లింగస్వామి,చేగూరి వెంకటేష్,అనిత మహేందర్ గౌడ్,లావణ్య యాదగిరి, మండల కో ఆప్షన్ మహమ్మద్ గౌస్, ఎంపీవో వినోదం,పంచాయతీ కార్యదర్శిలు, వివిధ శాఖల మండల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డిలో రేణుక ఎల్లమ్మ దేవి ఉత్సవాలు ప్రారంభం





టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

మండల కేంద్రంలోని పెద్ద మల్లారెడ్డి శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పెద్ద మల్లారెడ్డి గౌడ సంఘ సభ్యులు తెలిపారు. ఈనెల 24 వరకు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఆలయం నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా అమ్మవారి ఉత్సవాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కనులారా తిలకించారు. ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. 21న గ్రామ దేవతలకు కొబ్బరికాయలు కొట్టడం, బోనాలు తీయడం ఉత్సవాల రోజులలో సాయంత్రం ఒగ్గు కథ నిర్వహించబడునునని కావున మండల పరిసరాల పరిధిలోని గ్రామాల ప్రజలు, భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని గ్రామ గౌడ సంఘ సభ్యులు కోరారు.

## భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### పద్మశాలి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం రాబోయో భువనగిరి పార్లమెంట్ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం కాయమని పద్మశాలి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విడెం సాయి కిషోర్ నేత ఓ ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన 6 గ్యారంటీలను నెరవేర్చమని ఇది ప్రజా పాలన ప్రభుత్వమని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శాయశక్తులా పనిచేస్తమన్నారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌ని అత్యదిక మెజారిటీతో గెలిపించుకుంటామని అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బడుగు బలహీన వర్గాలు, రైతులు పద్మశాలీలు, సుబిక్షంగా ఉంటారని పేర్కొన్నారు.అందరికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని ప్రతి ఒక్కరు పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఫలితాల్లో సత్తా చాటిన

### నారాయణపురం ఫలక్నామ కాలనీ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టీజీ సెట్ గురుకులం 2024 ఫలితాల్లో నారాయణపురం మండల కేంద్రంలోని ఫలక్నామ కాలనీకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు.ఎస్.కె ఆఫియా చౌటుప్పల్ గురుకులం,చిలువేరు సిరివెన్నెల తుఫాన్ పేట గురుకులం,చెలివేరు వరుణ్,బోల్ల సాయి రక్షిత్,చిలువేరు నిహాల్ సర్వేలు గురుకులం, చిలువేరు యాదర్శి సింహ మునుగోడు గురుకులం లో సీట్లు సాధించారు.ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థిని విద్యార్థులకు కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే పాషా,చిలువేరు శంకర్, సింగం కృష్ణ, బాకారం శీను, చిలివేలు రమేష్, చిలువేరు నరేందర్, చిలువేరు శివ,షేక్ హర్షద్ పాల్గొన్నారు.

## పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కార్యక్రమం నేపథ్యంలో హయత్ నగర్ డివిజన్ పరిధిలోని గడప గడపకు వెళ్లి ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలో వివరిస్తూ తనదైన శైలిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంటున్నారు గుర్రం శ్రీనివాసరెడ్డి. మల్కాజ్ గిరి నియోజకవర్గం ప్రజలకు సేవ చేయాలనే ఏకైక లక్ష్యంతో పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచారన్నారు. ఒక మహిళ తన కుటుంబం కోసం బాధ్యత తీసుకొని ఇంటిని ఎలా చక్కదిద్దుతుందో పార్లమెంటు ఎన్నికల్లో పట్నం సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కృష్ణ నాయక్, హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షులు సంతోష్, వెంకటేష్, రవి, విజయ్, గణపతి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన తహసిల్దార్ రాజనీ

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామంపేట్

మెదక్ జిల్లా రామయంపేట మండలం కోనాపూర్ అక్కన్నపేట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ రజని సందర్శించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ రాజనీ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల వలన ధాన్యం తడుస్తుందని రైతుల నష్టపోతురని ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోలు జరపాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యం దళారులకు విక్రయించకుండా



కొనుగోలు కేంద్రం తరలించాలని సూచించారు

TIMES OF VARTHA (21-04-24)f_times of varha main (13-2).qxd 4/21/2024 7:04 AM Page 4



# వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం




ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలపై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్యలో అత్యవసరం అయితే తప్ప ఎండలో తిరగవద్దని,అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆశ, ఎ.ఎన్. ఎం. ల వద్ద, అంగన్ వాడీలలో ఓ.అర్.ఎస్. ద్రావణం అందుబాటులో ఉంచినట్లు, పి.హెచ్.సి. ల యందు ఓ.ఆర్.ఎస్. ద్రావణం, ఐ.వి. ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను ధరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చున్నారు.వేడి ఎక్కువగా ఉండే సమయంలో వంట చేయడం మానుకోవాలనీ, వంట ప్రదేశాన్ని తగినంతగా గాలి, వెలుతురు ఆడడానికి తలుపులు, కిటికీలను తెరవాలని, ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటెడ్ శీతల పానీయాలు, పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలను నివారించాలని,ఇవి వాస్తవానికి ఎక్కువ శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపు నొప్పికి దారి తీయవచ్చని అన్నారు. అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని , నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు.లి ఆర్టీసీ బస్సుల్లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలతో ఉన్న ఇట్టి పోస్టర్లు ప్రదర్శించాలని, బస్సు డ్రైవర్లకు, కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక చమట, దాహం, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్ళడం లేదా 108కు ఫోన్ చేయాలని కోరారు.అదే విధంగా వీరికి సహాయం అందువరకు చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ, వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, టీఎస్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, ఎస్డీపివో నీలోహన, అధికారులు తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం తడవకుండా రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



రానున్న రెండు రోజుల్లో తెలంగాణ జిల్లాలో వాతావరణ సమతుల్యతలతో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతుల పండించిన ధాన్యం, తడవకుండా, నష్టపోకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారుల ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అకాల వర్షాల వల్ల తడవకుండా చర్యలు చేపట్టాలని ,అదనపు టార్పిండ్లను అందుబాటులో పెట్టుకోవాలని, రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని, ఉన్నతాధికారుల క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చినప్పుడు కొనుగోలు కేంద్రాల సమగ్ర సమాచారం కొనుగోళ్లు ,రవాణా, చెల్లింపుల రిజిస్టర్లు నిర్వహణ సక్రమంగా నిర్వహించాలన్నారు.

# జిల్లాలో ప్రజారోగ్య కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లాలో ప్రజారోగ్య కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. శనివారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయ్ అధ్యక్షతన రాష్ట్ర ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్యశాఖలోని ప్రోగ్రాం అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పైన మహబూబాబాద్ జిల్లాని అన్ని ఆరోగ్య కార్య క్రమాలలో ముందు వరుసలో ఉంచాలని, ట్రైబల్ ఆరోగ్య కేంద్రాలలో సికెల్ సెల్ ఎనీమియా కేసులను నమోదు చేయాలని, కీటక నియంత్రణ వ్యాధుల అదుపుకు ప్రజల లో అవగాహన కార్రమాలు చేపట్టాలని, ఫోకల్ స్ప్రే కార్యక్రమం మరియు డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం లో వెనుక బడిన ఆరోగ్య కేంద్రాల ను గుర్తించి 100 శాతం పూర్తి చేయాలన్నారు. క్షేత్ర స్థాయి ఉద్యోగులకు ఇవ్వ వలసిన శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని, జాతీయ టీ బి కార్యక్రమంలో డీ బి టీ పూర్తి చేయాలన్నారు. క్లినికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, హెూమియో ఆయుర్వేద సిద్ధ యోగ ఫిజియోథెరపీ క్లినిక్లను విధిగా రిజిస్టర్ చేయాలని, చేయించుకొని వారిని గుర్తించి వెంటనే రిజిష్టర్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సమీక్ష సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ప్రోగ్రాం అదికారులు, డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళీధర్, డాక్టర్ సుదీర్ రెడ్డి, డాక్టర్ బిందుశ్రీ, డాక్టర్ విజయ్,డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ రవీందర్ రావు, ఇన్చార్జి డీ పీ హెచ్ ఏను ఓ మంగమ్మ, ఎన్ హెచ్ ఎం డి పి ఓ రుక్కుద్దీన్, వసంత, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మంద జగన్నాథంని కలిసిన మధిర అసెంబ్లీ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నాగర్ కర్నూల్ బిఎస్పి పార్టీ ఎంపీ అభ్యర్థి మంద జగన్నాథం ని మర్యాదపూర్వకంగా కలిసి వారి గెలుపుకై మద్దతు తెలపడం జరిగింది. కార్యక్రమంలో మధిర అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ విజయకుమార్ , అసెంబ్లీ అధ్యక్షులు దారెల్లి రమేష్, ఖమ్మం జిల్లా మెంబర్ పల్లెపొంగు రాజశేఖర్, అడ్వకేట్ వేల్పుల రామయ్య పాల్గొనడం జరిగింది.

# దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలు బహుకరణ.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారు గట్టయ్య సెంటర్ లో గల రోటరీ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్లో శనివారం 25 మంది దివ్యాంగులకు జైపూర్ పరిజ్ఞానంతో తయారుచేసిన కృత్రిమ పాదాలను ఉచితంగా పంపిణీ చేశారు . అమెరికాలోనే దేశరాజు రవి మరియు శైలజ ఖమ్మం జిల్లా ఎన్నారై ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేసినారు . ఈ సందర్భంగా దీనికి సహకరించిన దొడ్డపనేని హరినాథ్ (యుఎస్ఏ) అభినందించినారు . అమెరికాలో స్థిరపడిన మాతృదేశాన్ని మర్చిపోకుండా సహాయం చేస్తున్న దాతులను వక్తులు కొనియాడారు . ఈ పంపిణీ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కే వెంకటరెడ్డి , డీఎన్ఎఫ్ చైర్మన్ బోనాల రామకృష్ణ , ప్రతినిధి బయ్యన బాబురావు,రోటరీ ట్రస్టు కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు , కో ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు , కార్యదర్శి పి.ముత్తయ్య , ఐ.రామకృష్ణ , బి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు .

# జిల్లా వ్యాప్తంగా ఓటరు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల ప్రకారం జిల్లావ్యాప్తంగా ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు ప్రాధాన్యతపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు స్వీప్ నోడల్ అధికారి జినుగు.మరియన్న తెలిపారు. ఓటు హక్కు, ఓటు వేయడం ఒక సామాజిక బాధ్యత, వంద శాతం ఓటింగ్ తదితర ఓటరు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నవని అందులో భాగంగా స్వీప్ నోడల్ అధికారి జినుగు.మరియన్న, ఆధ్వర్యంలో శనివారం రోజున మహబూబాబాద్ డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాలలోని..పలు పోలింగ్ స్టేషన్లో ఓటర్ అవగాహన కార్యక్రమాలు, మహబూబాబాద్ పట్టణం లో పలు పోలింగ్ స్టేషన్లో, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో ర్యాలీలు, లక్ష్మీపురం ( గూడూరు) లో అంగన్వాడి వారి ఆధ్వర్యం లో రంగోలి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా త్వరలో అనగా తేదీ.13.05.2024 (సోమవారం) నాడు జరిగే పోలింగ్ లో పండుగ వాతావరణం లో ఓటర్లందరూ పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ పలు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమాల లో స్వీప్ నోడల్ అధికారి జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి. వరలక్ష్మి, సీడీపీవో నిలోఫర్, అంగన్వాడి టీచర్లు, డి.ఆర్.డి.ఎ సిబ్బంది శ్యామ్, అశోక్, సాంస్కృతిక కలాబృందం రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీనీ చూసి ఓటు వేయాలి

**నియోజకవర్గ వాణిజ్య సెల్ కన్వీనర్ వంగ వేటి శ్రీనివాస రావు**



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె మోడీ నీ చూసి ఓటు వేయాలని కోదాడ నియోజక వర్గం వాణిజ్య సెల్ కన్వీనర్ వంగ వేటి శ్రీనివాస రావు అన్నారు. శనివారం మండల కేంద్రం లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో బాగంగా పలు గ్రామాల లో బిజెపి అభ్యర్థి శానం పుడి సైదిరెడ్డి గెలుపు కోసం ఇంటింట ప్రచారం నిర్వహించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బానోతు శ్రీను నాయక్, బూతు అధ్యక్షులు కొత్త ధర్మా రెడ్డి, అప్పల సైదులు, బొంత వెంకటేశ్వర్లు , పూర్ణా చారి, సతీష్ శివ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి గా షేక్ బాజి బాబా నామినేషన్



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని 17-ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థి గా షేక్ బాజి బాబా శనివారం ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె ఐకెపి కార్మికులు వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని పిహెచ్యన్ సీతా అన్నారు శనివారం మండల పరిధిలోని బల్లు తండా గ్రామంలో ఐకెపి కేంద్రం వద్ద పనులు చేస్తున్న కార్మికుల కు అవగాహన కల్పించి సలహాలు సూచనలు చేశారు.ఈ వేసవిలో విపరీతంగా ఎండలు పెరిగి వడ దెబ్బ బారిన పడుతున్నారని ఉదయం పది గంటల లోపు సాయంత్రం నాలుగు గంటల తరువాత పనులు చేయాలని తరుచుగా నీటిని త్రాగాలని మజ్జిగ నిమ్మరసం త్రాగాలని అత్య అవసరం అయితే తేలిక పాటి వస్త్రాలు ధరించి గొడుగు వేసుకొని వెల్లాలని రోడ్ల పై దొరికే ఎలాంటి పానీయాలు తీసుకోరాదని చెప్పారు . ప్రతి గ్రామం లో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్లు ఆశ కార్యకర్త రేషన్ డీలర్ల వద్ద ఓ అర్ యస్ ప్యాకిట్లు అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్కరు వాటిని ఉపయోగించు కోవాలని కోరారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కమలమ్మ ఏ యన్ యం జయసుధ రమాదేవి ఆశలు తదితరులు పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోతే ఆధ్వర్యంలో బల్లుతండ జీపీ పరిదిలో ఐకేపీ కార్మికులకు వడదెబ్బ లక్షణాలు, జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం గురించి సీత అవగాహన కల్పించారు. ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు చెమట పట్టక పోవడం, శరీర ఉషోగ్రత పెరగడం, వణకు పుట్టడం,మగతగా ఉండడం, పిట్ రావడం, పాక్షికంగా అపస్మరక లోకి వెళ్ళడం జరుగుతుంది అని వివరించడం జరిగింది. తరుచుగా మంచినీళ్ల త్రాగడం, మజ్జిగ, నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు, పల్ల రసాలు తీసుకోవాలి సూచించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో బయటికి వెళితే, కాళ్ళకు చెప్పులు ధరించడం,టోపి,గొడుగు,తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు,పోస్ట్ ఆఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్, ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని అత్యవసర పరిస్థితుల్లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలమ్మ సూపర్ వైజర్ సిస్టర్ జయసుధ., రమాదేవి ఆశ పాల్గొన్నారు.

# బిక్కనూర్ పోలీస్ స్టేషన్లో వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూర్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేస్ నమోదు చేసినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. జంగంపల్లి గ్రామానికి చెందిన ఉప్పలవాయి బాల మల్లయ్య, తండ్రి పెద్ద మల్లయ్య వయసు 60 సంవత్సరాలు, కులం కురుమ, వృత్తి వ్యవసాయం, గ్రామం జంగంపల్లి మండలం బిక్కనూర్ కామారెడ్డి జిల్లా అనే వ్యక్తి మానసికంగా సరిగా లేక పోయిన సోమవారం (15. 04. 24) ఉదయం ఉందాజ నాలుగు గంటలకు ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్ళినాడు. వెళ్లేటప్పుడు తెల్ల దోతి తెల్ల లుంగి ధరించి గులాబీ రంగు చెద్దారు తీసుకొని వెళ్ళినాడు . చామాను చాయ రంగు ఉంది 5.6 ఎత్తు ఉంటాడు. చుట్టుపక్కల మందుల దగ్గర వెతికి దొరక లేకపోవడంతో నేడు తన భార్య మల్లవ్వ దరఖాస్తు పై మిస్సింగ్ కేసు నమోదు చేయబడ్డది. దర్యాప్తు ప్రారంభించబడింది.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 21-04-2024



# కెసిఆర్ తెచ్చిన స్కీములన్నీ స్కాములే

**అభివృద్ధి మరిచిపోయి అక్రమాలు చేసిన బీఆర్ఎస్, అదే బాటలో కాంగ్రెస్**

**తెలంగాణ ఉద్యమం అనంతరం నిధులు, నియామకాలు కేసీఆర్ కుటుంబానికి దక్కాయి**

**ఉద్యమ కారులను కేసీఆర్ పూర్తిగా మోసం చేశారు**

**లిక్కర్ స్కాం లో కవితకు 5 నుంచి 7 ఏళ్ల శిక్ష పడే అవకాశం ఉంది**

**దేశం కోసం, ధర్మం కోసం బిజెపికి ఓటు వేయాలి**

**1980 నుంచి బిజెపితో అనుబంధం**

**నిజామాబాద్ జిల్లా ఉద్యమ జేఏసీ చైర్మన్ ఐ. గోపాల్ శర్మ**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెచ్చిన స్కీమ్స్ అన్ని స్కామ్స్ అని తెలంగాణ ఉద్యమ జేఏసీ చైర్మన్ ఐ. గోపాల్ శర్మ విమర్శించారు. శనివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ స్టేట్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్, నేషనల్ మేనిఫెస్టో కమిటీ మెంబర్, జేఏసీ చైర్మన్ గోపాల్ శర్మ మాట్లాడుతూ.. 1980 నుంచి బీజేపీతో అనుభందం ఉందని అన్నారు. దేశం కోసం, ధర్మం కోసం ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేయాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమంలో కష్టపడి పని చేస్తే నిధులు నియమకాలు కేసీఆర్ కుటుంబానికి దక్కాయని, కేసీఆర్ స్కీమ్స్ అన్ని స్కామ్స్ మాత్రమే నని అన్నారు. కాళేశ్వరం పేరుతో కోట్లాది రూపాయలు నీటిపాలు చేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులకు మొండి చేయి చూయించి ఒక్కరికి కూడా పదవులు ఇవ్వలేదన్నారు. ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తులను తీసుకువచ్చి ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు ఇస్తున్నారన్నారు. నిజామాబాద్ ఎంపీ టికెట్ కూడా అలాగే ఇచ్చారని అన్నారు. ఇదిలా ఉండగా లిక్కర్ స్కామ్ లో కవితకు 5 నుంచి 7 ఏళ్లు శిక్ష పడే అవకాశం ఉందని వారు చేసిన అక్రమాలు, అవినీతి ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తూ భార్యాభర్తల సంభాషణలు వింటూ, సినిమా హీరోయిన్ ల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. నిజామాబాద్ నడి ఒడ్డున ఉన్న కలెక్టరెట్ కూలగొట్టి ఊరు చివర కట్టి ప్రజలకు ఇబ్బందులు చేశారని అన్నారు. సిరిసిల్లలో 950 లారీలతో ఇసుక తరలిస్తే అడ్డుకున్న వాళ్ళను ఇష్టం వచ్చినట్లు కొట్టడంతో ఐ పి ఎస్ నక్కలు కొట్టి పాస్ ఆయ్యవా అంటూ బాధితులకు సపోర్ట్ గా నిలవడంతో నా పై కూడా కేసులు పెట్టి, నా ఫోన్ ను కూడా ట్యాపింగ్ చేశారని అన్నారు. అయినా కూడా ఇసుక అక్రమాలపై. ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి కొట్లాడమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని సార్లు పాలించినా మార్పు రాదని, అభివృద్ధి జరగదని అన్నారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి వేశారని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని ఆపై మోసం చేస్తున్నారన్నారు. ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బిజెపిని, మోడీ నాయకత్వాన్ని బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి దేశ అభివృద్ధికి భాగస్వాములు కావాలన్నారు. బిజెపితోనే దేశం సుభిక్షంగా ఉంటుందని మేధావులు నాయకులు ప్రజలు గమనించాలన్నారు. ఈ సమావేశంలో అడ్వకేట్ శరత్ పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ స్టూడెంట్స్ యూత్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ధీరాజ్**




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా వేసవికాలంలో తరగతులను నిర్వహిస్తున్న కార్పోరేట్ ప్రవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టూడెంట్స్ యూత్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రింగు ధీరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ బోర్డు మార్చి 31 నుంచి ఇంటర్ కళాశాలకు వేసవికాల సెలవులు ఇచ్చిందని తెలిపారు. కానీ కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలలు జెఈఈ, నీట్, ఎంసెట్ పేర విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. ఇంటర్ విద్య శ్రీచైతన్య, నారాయణ విద్యా సంస్థలు అడుగు పెట్టాక రోజుకు 16 నుంచి 18 గంటలు చదువు పేర విద్యార్థులను హింసిస్తున్నారు. అది తాళలేక ప్రతి అకడమిక్ ఇయర్లో పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నరని అవేదన వ్యక్తం చేశారు. దానికి తోడు వేసవిలోను తరగతు లు నిర్వహణ మూలంగా మానసికంగా ఇబ్బందులూ తలెత్తే ప్రమాదం ఉందన్నారు. తమ పిల్లలు బాగా చదవాలనే తల్లిదండ్రులు కోరికలు ఆసరాగా చేసుకొని స్పెషల్ క్లాస్ లు అది ఇదని రకరకాల పేర్లతో తల్లిదండ్రులను మభ్యపెట్టుతూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదే విధంగా కనీసం పదిఫలితాలు రాకున్నా బోర్డు అనుమతి లేకున్నా ఇంటర్ అడ్మిషన్స్ చేస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే బోర్డు నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తూ, అక్రమంగా ఇంటర్ అడ్మిషన్స్ చేస్తున్నా విద్యాసంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జంగంపల్లి బస్టాండ్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



భిక్కనూర్ మండలంలోని జంగంపల్లి బస్ షెల్టర్ లో శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే. దర్యాప్తు చేపట్టిన పోలీసులు మృతుడు కామారెడ్డి చెందిన సాయిలు వయసు (44) గా గుర్తించారు. అనంతరం అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సాయిలు ఫిట్స్ కారణంగా మృతి చెందినట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకులు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకులు ఇద్దరు చనిపోయిన సంఘటన తొర్రూరు మండలం మాటేడు గ్రామ శివారు బొడ్లడ గ్రామ స్టేజి సమీపంలో ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.వేగంగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బైక్ ను ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు ఈ సంఘటనలో.ఇద్దరు మృతి చెందినట్లుగా గుర్తించారు. మృతులు చిన్న గూడూరు మండలం గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన జక్కుల హరీష్.అతని నాలుగు సంవత్సరాల కుమారుడుగా గుర్తింపు.సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రములో,గ్రామ బూత్ అధ్యక్షులు, యువనాయకులు, అన్నగౌడోళ్ల హన్మగౌడ్ ఆధ్వర్యములో వారి సహచరులతో కలిసి, బీజేపీ గెలుపుకోసం, ఇంటింటాప్రచారం నిర్వహించారు. ఈ నందర్భముగా మోదీప్రభుత్వ, ప్రజలకు అందుస్తున్న పథకాల గురించి వివరిస్తూ, మరోసారి కేంద్రములో మోదీ ప్రభుత్వం పరిపాలన సాగటానికి, కమలం పువ్వుకు ఓటువేసి,భారతీయ జనతాపార్టీని గెలియించాలని,ప్రజలను కోరారు . కార్యాక్రమములో యువకులు తిరుమల నరేష్ గౌడ్, ఊరడి అశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజూ ఏడు నామినేషన్లు

**16కు చేరిన ఎంపీ అభ్యర్థుల నామినేషన్లు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గానికి సంబంధించి మూడవ రోజైన శనివారం ఏడు (7) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఇప్పటికే స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన రాగి అనిల్, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన భూక్యా నందు, బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా నామపత్రం అందజేసిన దేవతి శ్రీనివాస్ లు శనివారం సైతం రెండవ సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారని అన్నారు. అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులుగా ఆరే రాజేందర్, గంట చరితా రావు, సయ్యద్ అస్గర్, మిర్యాల్కర్ జయప్రకాష్ నామినేషన్లు వేశారని వివరించారు. ఇప్పటివరకు మొత్తం 16 నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.




# ఎంపీగా నిజామాబాద్ ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి

**ఒక్కొక్కరు ఒక్కో జీవన్ రెడ్డిగా, గెలుపే లక్ష్యంగా పని చేయాలి**

**రాహుల్ గాంధీనీ ప్రధానిగా చేయడమే లక్ష్యంగా సైనికుల్లా పని చేద్దాం**

**రైతులకు అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించండి**

**నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటి పర్తి జీవన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తనను ఎంపీగా గెలిపించి నిజామాబాద్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. ఉమ్మడి బాల్కొండ మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నియోజక వర్గం ఇంఛార్జి సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ముప్కాల్ మండలంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటి పర్తి జీవన్ రెడ్డి ముందుగా కాంగ్రెస్ పార్టీలో చేరిన బీ ఆర్ ఎస్, బిజెపి నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డిని గెలిపించడమే ధ్యేయంగా అందరినీ కలుపుకొని పోవాలని, కార్యకర్తలు, నాయకులు సమష్టిగా సైనికుల్లా పని చేయాలని సునీల్ రెడ్డీ దిశా నిర్దేశం చేశారు. ఇంటింటా తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు వివరిస్తూ, రైతు సమస్యల పై పోరాటం చేసే జీవన్ రెడ్డిని పార్లమెంట్ లో గళం వినిపించేందుకు పంపాలని పిలుపునిచ్చారు. కష్ట కాలంలో అండగా నిలిచే జీవన్ రెడ్డినీ గెలిపించాలని అన్నారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాని మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్న జీవన్ రెడ్డిని గెలిపించి ఇండియా కూటమి అధికారంలోకి తీసుకు వచ్చి దేశానికి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని అన్నారు. ప్రజాస్వామ్య పరి రక్షణ కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలన్నారు. అధికారం లేకున్నా కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నరనీ సునీల్ రెడ్డీనీ కొనియాడారు. రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ తో ఉత్తర తెలంగాణ సస్య శ్యామలం చేస్తోందన్నారు. అదేవిధంగా ప్రాణ హిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తే ఒకే ఒక లిఫ్ట్ తో నీరు తరలించే అవకాశం ఉండేదని, కేవలం 40 వేల కోట్లతో ప్రాజెక్ట్ పూర్తి చేసే అవకాశం ఉండగా కమిషన్ల కక్కుర్తితో లక్ష కోట్లతో నిర్మాణం చేపట్టారని విమర్శించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేస్తే సంక్షేమ పథకాలు నిలిపి వేస్తామని చెప్పారు. ఉచిత విద్యుత్ సర ఫరాలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుంది కాంగ్రెస్ పార్టీ అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారా..? గృహాలకు 200 యూనిట్ల వరకు ఇస్తున్నారా చెప్పాలన్నారు. ఇదిలా ఉండగా 2008-09 లో రైతులను రుణ విముక్తులను చేయాలని, ఒక్కో రైతుకు లక్ష రూపాయలు మాఫీ చేసిందని, రైతులకు రుణ మాఫీ చేయాలంటే మోడీకి మనసు రావడం లేదన్నారు. బడా వ్యాపారవేత్తలకు మాత్రం లక్షల కోట్లు మాఫీ చేశారన్నారు. రైతులకు గిట్టుబాటు కావాలంటే క్వింటాల్ కనిసం రు.3000 కావాలన్నారు. మద్దతు ధరకు అనుగుణంగా క్వింటాల్ కు రు.500 బోనస్ అందిస్తామన్నారు. ఖరీఫ్ ఆరంభం నాటికి 2 లక్షల రుణ మాఫీ, నూతన రుణాలు అందిస్తామని అన్నారు. జాతీయ స్థాయిలో ఇండియా కూటమి ఏర్పడనుందని తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసి, మద్దతు ధర కల్పిస్తామని, గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, గల్ఫ్ లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రు.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని, బీడీ కార్మికులకు కటాఫ్ తేదీ తొలగించి, ఎటువంటి ఆంక్షలు లేకుండా పెన్షన్ 4000 అందిస్తామన్నారు. అయితే ఈనెల 22న నామినేషన్ వేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున తరలి వచ్చి, కాంగ్రెస్ పార్టీ విజయానికి నాంది పలుకాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు అన్వేష్ రెడ్డి, గంగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ డిగ్రీ కళాశాల లపై చర్యలు చేపట్టాలి

**యూనివర్సిటీ ఆడిట్ సెల్ డైరెక్టర్ కు వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ యూనివర్సిటి పరిధిలో ఉన్న కనీస నిబంధనలు పాటించని, డెవలప్ మెంట్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలఆలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు డిమాండ్ చేసింది. జిల్లాలోని జూనేర (నిజామాబాద్), నలంద ( బీమ్గల్), ఉషోదయ (నిజామాబాద్), సి ఎస్ ఐ (నిజామాబాద్), సక్సెస్ (ఆర్మూర్), విజేత (ఆర్మూర్), ఎస్ఆర్కె (కామారెడ్డి), సాందీపని (కామారెడ్డి), శ్రీ ఆర్యభట్ట (కామారెడ్డి), వశిష్ఠ (ఆర్మూర్), మంజీరా (ఆర్మూర్), విజ్ఞాన భారతి (కామారెడ్డి), శ్రీ సాయి (నందిపేట్), ప్రజ్ఞ (కామారెడ్డి) కాలేజీలపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆడిట్ సెల్ డైరెక్టర్ కు పి.డి ఎస్.యూ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ కట్టనిచో ఎగ్జామ్ ఫీజు కట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. దీంతోపాటు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ డబ్బులను కూడా కట్టించుకుంటున్నారని, పలు కాలేజీలకు స్వంత భవనాలు, ల్యాబ్ లు లేవని, అర్హతలు కలిగిన స్టాఫ్ లేనందున అధిక సంఖ్యలో విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారని అన్నారు. అంతేకాకుండా ఫైర్ గ్రౌండ్ లు సౌకర్యాలు లేకుండా నడుపుతున్నారని, పైన పేర్కొన్న కాలేజీలపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు దేవిక, రవీందర్, ప్రిన్స్, సాయి కృష్ణ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ సదుపాయాన్ని వినియోగించుకోవాలి

**చీఫ్ లీగల్ ఎయిడ్ రాజ్ కుమార్ సుబేదార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



లీగల్ ఏడ్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని చీఫ్ లీగాల్ ఎయిడ్ రాజ్ కుమార్ సుబేదార్ అన్నారు. జిల్లా కారాగారంలో ఉంటున్న ఖైదీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు యావత్ భారత దేశంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ఏ ఖైదీ న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్తోమత లేదో అటువంటి వారికి ఆయా న్యాయస్థానాలలో కేసులు విచారింపబడుతున్నాయో వారికి లీగల్ ఎయిడ్ ఇచ్చే సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ఇటువంటి సందర్భాలలో ఎవరికైతే న్యాయ సహాయము అవసరమో వారు ఆయా న్యాయస్థానాలకు తెలియజేయవచ్చు లేదా జిల్లా న్యాయ సేవ సాధికారిక సంస్థ ద్వారా, జిల్లా కారాగారా పర్యవేక్షకులకు కూడా అర్జీ పెట్టుకోవచ్చన్నారు. దీనివలన త్వరత గతిన కేసుల పరిష్కారం జరుగుతూ దీర్ఘకాలంగా జైల్లో ఉంటున్న ఖైదీలను త్వరగా, సత్వరంగా న్యాయం జరగటానికి ఈ వ్యవస్థను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్స్ సభ్యులు గంగోనే శుభం, ప్రమోద్, జిల్లా కారాగార అధికారులు ఉపేంద్ర, రాజశేఖర్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు పేరు మీద ఓట్లు అడిగే వారికి బుద్ధి చెప్పండి

**మచ్చ లేని నాయకుడు కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి**

**గెలుపు కోసం అందరం కృషి చేద్దాం**

**జైలులో ఉన్న కూతుర్ని విడిపించుకునేందుకు**

**కేసిఆర్ బిజెపితో కుమ్మక్కయ్యారు**

**నిజామాబాద్ స్మార్ట్ సిటీగా ఎంపిక కాకపోవడం**

**వెనుక అరవింద్ వైఫల్యం**

**నిజామాబాద్ అర్బన్ లో ముఖ్య కార్యకర్తల**

**సమావేశంలో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



దశాబ్దాల రాజకీయ అనుభవంలో ఎటువంటి మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉర్దూ అకాడెమీ చైర్మన్ తహెర్ బిన్ హందాని, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, రాజేశ్వర రావు, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, కేశవ వేణు హాజరై నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని గెలిపించుకునేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్డులో గల లక్ష్మీ కళ్యాణ మండపంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జీవన్ రెడ్డికి అర్బన్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా నిజామాబాద్ లారీ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈనెల 22న నామినేషన్ వేయనున్న నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా వేలాది మంది తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవుడి పేరు మీద ఓట్లు అడిగే వారికి నిజామాబాద్ ఓటర్లు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పదేళ్లు రాష్ట్రాన్ని నాశనం చేసిన బీ ఆర్ ఎస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలంటే జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. మీటింగులకు వచ్చినట్లు ఓటింగ్ కు కూడా రావాలని కోరారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రజల హక్కులు కాల రాసేందుకు బిజెపి కుట్ర పన్నుతోందని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ అనుమతి వస్తె ఎకరానికి 10 వేలు పంట నష్టం పరిహారం అందిస్తామని, 90 రోజుల్లో 31 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ మినహా దేశంలో ఏదీ లేదన్నారు. నిరుపేదల ఖాతాల్లో 15 లక్షలు వేస్తామని చెప్పిన అరవింద్ ఇచ్చిన హామీలు ఒక్కటన్న నెరవేర్చారా అని నిలదీశారు. యూనివర్సిటీ, మెడికల్ కాలేజ్ తీసుకు వచ్చింది కాంగ్రెస్ పార్టీ యే అని గుర్తు చేశారు. కెసిఆర్ తన కూతురు కవితను జైలు నుంచి విడిపించుకునేందుకు బిజెపితో కుమ్మక్కు అయ్యారన్నారు. బీఆర్ ఎస్ కు ఓటేస్తే బీజేపీకి ఓటు వేసినట్టే అని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరిచేందుకు తెలంగాణలో 15 ఎంపి సీట్లు సాధిస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. అందరం కృషి చేసి, జీవన్ రెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకుంటామని నాయకులంతా పిలుపు నిచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి మినహా తెలంగాణ ఏర్పాటు తర్వాత నిజామాబాద్ లో జరిగిన అభివృద్ధి ఏమి లేదని పైగా నిజామాబాద్ అభివృద్ధి పై నిర్లక్ష్యం వహించారన్నారు. రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పటికీ కవిత నిజామాబాద్ అభివృద్ధి పై వివక్ష చూపారన్నారు. పసుపు బోర్డు నోటిఫికేషన్ లో ఎక్కడ ఏర్పాటు చేస్తారో కూడా పేర్కొనలేదన్నారు. తాను ఎంపీగా గెలిచిన తర్వాత పసుపు బోర్డ్‌ను నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ గా ఎంపికైందని, నిజామాబాద్ స్మార్ట్ సిటీగా ఎంపిక కాకపోడం అరవింద్ వైఫల్యం కాదా అని నిలదీశారు. నిజామాబాద్ లో సిటీ బస్సులు ఏర్పాటు చేసి ఉచిత బస్సు సౌకర్యం, మైనారిటీ డిగ్రీ కళాశాలను ఏర్పాటు, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు, వ్యవసాయ కళాశాల, హార్టి కల్చర్ కలశాల ఏర్పాటు చేస్తామన్నారు. నిజామాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే నంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దుతానని తెలిపారు. పాకిస్థాన్ మెడలు వంచి, బంగ్లాదేశ్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ యే అని ఆయన గుర్తు చేశారు. దేశ సమగ్రత కోసం ప్రాణ త్యాగం చేసింది ఇందిరా గాంధీ అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే రాహుల్ గాంధీని ప్రదాన మంత్రి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు వస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. ముందుగా జీవన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా పలువురు పార్టీలో చేరగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువాతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సాలూర మండలంలోని కుమ్మన్ పల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కుమ్మన్ పల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ స్వాగత తోరణం వద్ద 12 అడుగుల శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్టాపనకు మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం హోమం నిర్వహించి స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం విచ్చేసిన హనుమాన్ మాల దారులకు, భక్తులకు, ప్రజలకు హనుమాన్ మాల దారుడు, గురుస్వామి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దొడ్ల రవీందర్ రెడ్డి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని టీజీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బోధన్ మండల విద్యాధికారి కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాల నాగేష్ మాట్లాడుతూ బోధన్ పట్టణంలోని ఆదిత్య పాఠశాలకు చెందిన ఓ బస్సును గురువారం డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపటం కళ్ళకు కట్టినట్టు కనబడిందన్నారు. రైలు వచ్చే సమయానికి గేట్లు పడ్డ కూడా బస్సును ఆపకుండా రెండు గేట్ల మధ్యలో ఆపడం ఏంటని మండిపడ్డారు. ఇందుకు నిర్లక్ష్యం వహించిన పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ, పీరాజీ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం ప్రవేశ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన లిటిల్ ఫ్లవర్..

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



ఏప్రిల్ (20) ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలలో పోచంపాడు లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు 30 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షల్లో విజయం సాధించినట్లుగా పాఠశాల మొదటి కౌన్సిల్లో 30 మంది విద్యార్థులు సాధించిన ఫలితాలను బట్టి పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులు తమ పాఠశాలకు మంచి పేరు ప్రతిష్ట చేయడం సంతోషకరమని తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నతమైన రంగాలలో ఉండడం విద్యార్థుల పట్ల ఉపాధ్యాయ బృందం ప్రోత్సాహం ఎంతైనా ఉందని తెలిపినారు.

## ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

**ముఖ్యఅతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్





నిజామాబాద్ జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. నిజామాబాద్ జిల్లా ఫైర్ ఆఫీసర్ జి. మురళి మనోహర్ రెడ్డి నేతృత్వంలో వారం రోజులపాటు ప్రణాళికను అనుసరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్ర కార్యాల యంలో అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ముగింపు వేడుకలకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక పరికరాలను, డెమో, స్టేషన్ స్పిన్ కలర్స్, మెకానికల్, ఫోమ్ ఆయిల్ ఫైర్ మీద వాడే ఫోమ్, నీరు బోట్స్ కాట్టర్ అన్ని పరికరాలను కమిషనర్ వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఫైర్ సిబ్బంది చేస్తున్న సాహసోపేత కర్తవ్యాలను ఆయన అభినందించారు. ఎత్తయిన బిల్డింగు, షాపింగ్ కాంప్లెక్స్ గాని అగ్నిమాపక శాఖ వారి పర్మిషన్ తీసుకోవాలని, చిన్నచిన్నగా సంభవించే అగ్ని ప్రమాదాలను వాటిని అరికట్టాలని, లేని పక్షంలో చాలా ఆస్తి నష్టం ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందని, అగ్నిమాపక శాఖ వారి సేవలు చాలా రిస్క్ తో కూడిన పని అని ప్రశంసించారు. అదేవిధంగా జిల్లా అగ్నిమాపక అధికారి జి. మురళీ మనోహర్ రెడ్డి, సహాయ అగ్నిమాపక అధికారి వి. భాను ప్రతాప్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు, వారి సిబ్బంది ఈ కార్యక్రమానికి చాలా చక్కగా నిర్వహించిన సిబ్బందిని అభినందించారు. అనంతరం ఫైర్ అధికారులను సిపి చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితమోర్చ, గిరిజన మోర్చా నాయకుల నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



భారతీయ జనతాపార్టీ మాక్లూర్ మండల శాఖ ఆధ్వర్యములో, మండల దళిత మోర్చా అధ్యక్షులుగా దామ రాజేశ్వర్ ను,అలాగే మండల గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శిగా నేనావత్ వినోద్ నాయక్ ను, శనివారం, మాక్లూర్ మండల బీజేపీ కార్యాలయములో,మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు, రామావత్ సురేష్ నాయక్ అధ్యక్షతనలో, ఏకగ్రీవంగ ఎన్ను కోని, నియామక పత్రం అందించినట్లు, మండల బీజేపీ అధ్యక్షులు సురేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమములో నియామక ప్రత్రాలను అందుకున్నవారు, బీజేపీ పార్టీ నియమనిబంధనలకు కట్టుబడి యుండాలని సమావేశం లో పాల్గొన్న పార్టీ నాయకులముందు, తెలియజేయడం జరిగింది. ఈ సందర్భముగా మోర్చా నాయకులు మాట్లాడుతూ, బీజేపీ పార్టి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, తెలియజేసి నట్లు అధ్యక్షులు తెలియజేశారు. కార్యక్రమములో వీరితోపాటు ముప్పెడా, గంగారెడ్డి,బీజేవైఎం మండల అధ్యక్షులు రాజశేఖర్ చిన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అసభ్యకరంగా చిత్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని రాముడు వేషధారణలో, అదేవిధంగా హోం మంత్రి అమిత్ షా ను లక్ష్మణుని వేషధారణలో చూపిస్తూ వారి మధ్య హిందూ దేవతలను అశ్లీలంగా, అసభ్యకరంగా చూపిస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. అయితే వాట్సప్ ద్వారా పోస్ట్ చేసిన వారి వివరాలను వారు వెల్లడిస్తూ ఆలూరు గ్రామానికి చెందిన తిర్మన్ పల్లి నవనీత్, ఫోన్ నెంబర్ 7093553242 నెంబర్ ద్వారా వాట్సాప్ తో పాటు ఇతర సోషల్ మీడియాలలో ప్రచారం అవుతుందన్నారు. దీంతో హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. దీనికి కారణమైన కారకులను వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ను కలిసిన వారిలో భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి న్యాలం రాజు, పోతన్కర్ లక్ష్మీనారాయణ, స్రవంతి రెడ్డి ఉన్నారు.



# నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డిని గెలిపించాలి

**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**ఎడపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎంపీ అభ్యర్థి సమీక్షా సమావేశం..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని వైఎస్సార్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఏకమొత్తంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిందని,పదేండ్ల బీజేపీ పాలనలో ఒక్కరికైనా రుణమాఫీ చేసిందా అని ప్రశ్నించారు. అంతేకాకుండా రుణ మాఫీ చేస్తే రైతులు సోమరిపోతులు అవుతారని బీజేపీ అంటోందని, బడా పారిశ్రామిక వేత్తలకు 16లక్షల కోట్ల రుణాన్ని ఏవిధంగా మాఫీ చేస్తారని ప్రశ్నించారు. ఈవిధమైన దేశ పాలనలో బ్రిటీషోళ్ళకు ఏమాత్రం తీసిపోలేదన్నారు. ధాన్యం మద్దతుదర 3వేలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమని,గత ఎన్నికల ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని చెప్పిన బీజేపీ పార్టీ రైతుల పెట్టుబడి, వ్యయాన్ని రెట్టింపు చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కులతత్వ మతతత్వ పార్టీ కాదని అన్ని వర్గాల వారిని సమానంగా చూస్తుందని, ప్రతిఒక్కరికి సమాన ప్రతిఫలాలు అందేలా చూస్తుందని చెప్పారు. రాష్ట్రంలో బిఆరెస్ పాలనలో 10సంవత్సరాలు విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు, హక్కుల రక్షణకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, బోధన్ షుగర్ ఫ్యాక్టరీని బీజేపీ ఎంపీ అయిన గోకరాజు గంగరాజుకు 51శాతం వాటాను కట్టబెట్టారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఫ్యాక్టరీ పునః ప్రారంభం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి పునఃప్రారంభం దిశగా అడుగులు వేస్తోందన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ కి పూర్వ వైభవాన్ని తీసుకువస్తామనే హామీని నిలబెట్టుకొని తీరుతామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకాడమని అన్నారు. పదేండ్లు బీజేపీ, బిఆరెస్ పార్టీలు ప్రజల జీవితాలను నాశనం చేశాయని యువకులకు, రైతులకు,మహిళలకు న్యాయం జరగాలని భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ 6నెలలు 4వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారని, నిజామాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపిస్తే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరుతుందని జీవన్ రెడ్డికి మంత్రి పదవి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. వైస్సార్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో రైతాంగానికి విద్యుత్ భారం కాకూడదని ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించిందని ఇప్పుడు ఉచిత విద్యుత్ అమలవుతున్న తెలంగాణలో మోటర్లకు మీటర్లు పెట్టాలని చూస్తుందని,ఎక్కడైనా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ అమలు,మోటర్లకు మీటర్లు పెట్టారా అని ప్రశ్నించారు. 2004లో ధాన్యం మద్దతు ధర 450 రూపాయలని 2014లో దాన్ని మూడింతలు పెంచి 1350 చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. అయితే బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు కేవలం 22వందల వరకు మద్దతు ధరను పెంచి రైతులను మోసం చేసిందని తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధాన్యం మద్దతు ధర ఏకంగా3 వేలకు పెంచుతామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన6 గ్యారెంటీ లను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఇచ్చిన వాగ్దానాలను ఏ రాష్ట్రంలో ఇంత తక్కువ కాలంలో నెరవేర్చలేదని, జిఎస్టీ పేరుతో బీజేపీ సామాన్యుల నడ్డి విరు స్తుందన్నారు. కొంతమంది బడా లీడర్లకు లక్షల కోట్లు మాఫీ చేసిన బీజేపీ సామాన్యుల నుండి ముక్కుపిండి వసూలు చేస్తుందన్నారు. బీజేపీ పార్టీకి 4వందల సీట్లు కాదుకదా 150 సీట్లు కూడా రావన్నారు. 10 ఏండ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వని కేసీఆర్, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 3నెలల్లోనే 30వేల ఉద్యోగలి ంచామన్నారు . కులాలు మతాలు అని చెప్పి రెచ్చగొట్టే వారి మాటలు పట్టించుకోకుండా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని, 6 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన జీవన్ రెడ్డి అత్యంత నైపుణ్యమున్న వ్యక్తని ఆయన్ను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడెమీ చైర్మన్ థాహెర్ బిన్ హందాన్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులిశ్రీనివాస్, నవీపేట్ ఎంపీపీ శ్రీనివాస్, నాయకులు బిల్లా రామ్మోహన్, ఈరంటీ లింగం, విజయ్ గౌడ్, మల్కారెడ్డి, మాజీ ఎంపీపీ గంగశంకర్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు సొసైటీ చైర్మన్ లు,కామప్ప,రాధా కిషన్ గౌడ్, రవికుమార్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
21-04-2024


# సంకల్పంతో విజయాలు సాధించవచ్చు

### తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరి

### ఘనంగా గిరిరాజ్ కళాశాల వార్షికోత్సవ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ఉత్తమ హోదాలను అందిపుచ్చుకోవడానికి, సంకల్ప బలం ముఖ్యమని తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. జీవితంలో విజయం సులువుగా రాదని, నిరంతరం శ్రమించాల్సిందేనని, మన ఆలోచన బాగా ఉంటేనే మంచి ఫలితాలు అందుతాయన్నారు. మన చుట్టూ ఉన్న ప్రకృతి నుంచి సీనియర్స్, జూనియర్స్ అని తేడా లేకుండా అందరి నుంచి మంచిని నేర్చుకోవాల్సిందేనన్నారు. విజయాలు రాలేదని నిస్పృహకు లోను కాకుండా అన్నింటిని సానుకూలంగా తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులను, ఉత్తమ గురువులను, లక్ష్యాలను




సాధించిన బంధుమిత్రులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రతి వ్యక్తికి సామాజిక బాధ్యత అత్యవసరం అన్నారు. అంతర్గత ప్రతిభకు, సృజనాత్మక శక్తికి పెద్దపీట వెయ్యాలన్నారు. మన ప్రత్యేకతను కనబరుస్తూనే చరిత్రలో మన గురించి ఒక పూట ఉండేలా చూసుకోవాలన్నారు. స్వామి వివేకానందుడు, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మాటల్ని ఆచరణలో పెట్టినప్పుడే నిలబడుతుందన్నారు. విద్య అంటే కేవలం తరగతికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో తమ పట్టు సాధించినప్పుడే ఉత్తమ పౌరులుగా మారవచ్చు అన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు చదివిన కళాశాలకు పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కళాశాల నివేదిక వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు గల కళాశాలగా, ప్రవేశాల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన గిర్రాజ కళాశాల వార్షికోత్సవానికి సరైన ప్రతి ఒక్కరూ అభినందనీయులన్నారు. ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, క్రీడలు, సాంస్కృతి రంగాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాస్త్రీయ జానపద నృత్యాలు అలరించాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, పతకాలు, బహుమతులను రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరి, ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్లు డాక్టర్ రఫీక్ అహ్మద్, డాక్టర్ వేణు, సాంస్కృతిక విభాగం సమన్వయ కర్త డాక్టర్ అంబర్ సింగ్, డాక్టర్ భరత్ రాజ్, డాక్టర్ ఆదెప్ప, డాక్టర్ సత్య వరప్రసాద్, డాక్టర్ లక్ష్మీనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ బాలమణి, డాక్టర్ ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో జరిగిన అధర్మాన్ని కట్టడి చేయాలని సీఎంకి వినతి

### ఏంఎస్ఎఫ్‌టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మారపు శ్రీకాంత్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




జెఎన్‌టియూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆయన ప్రాణ మిత్రుడు పూర్వ జెఎన్‌టియూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఓఎస్‌డిటూ వీసీ యొక్క రాష్ట్రంలో గల ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో గడిచిన మూడు సంవత్సరా లుగా వారు ఇరువురు చేస్తున్న అవినీతి అక్రమాల పైన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ఫిర్యాదు చేసామని ఏం ఎఫ్ టి ఎస్ ప్రధాన కార్యదర్శి ధర్మారపు శ్రీకాంత్ తెలిపారు. జేఎన్టీయూ హైదరాబాధ్ యూనివర్సిటీలో 70 సంవత్సరాలు పై బడిన వారు వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టే నాటికి మించకూడదు అనే నిబంధనను తుంగ లో తొక్కి అప్పటి ప్రభుత్వ పెద్దలకు కోట్లల్లో లంచం ఇచ్చి ఈ వైస్ ఛాన్సలర్ పదవిని తెచ్చుకున్నాడనీ, ఆయన వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజులకే పూర్వ జేఎన్టీయూఎచ్ ఓఎస్డీ టూ వీసి ను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి డిప్యూటేషన్ పైన ప్రభుత్వ అనుమతి లేకుండా తీసుకుని వచ్చాడని అప్పడి నుండి విరిరువురి ఆగడాలతో జెఎన్‌టియూ హైదరాబాద్ విశ్వవిద్యా లయం పతనం ప్రారంభం అయిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రతి పనికి ఒక ధర విధించి ఆ ధరను లిఅ"ధర్మా"ము ద్వారా తీసుకోవడం మొదలు పెట్టాడని ఇది సిగ్గుచేటుగా భావిస్తున్నానన్నారు. . ప్రస్తుత వీసీ పై మరికొన్ని గత ప్రభుత్వానికి ముడుపులు చెల్లించి తీసుకున్న పదవి అవ్వడం వలన ఆయన పైన ఎటువంటి చర్యలకు ఉపక్రమించలేదు.కానీ, అ"ధర్మం గా" చేసే ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయిన కారణం చేత అప్పటి విద్యా కార్యదర్శి ఇంఛార్జి వైస్ ఛాన్సలర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ గా ఉన్నా, వారు అ"ధర్మా" గా జరిగిన డిప్యుటేషన్ రద్దు చేశారు. అప్పటి నుండి పూర్వ ఓఎస్డీ టూ విసి వైస్ ఛాన్సలర్ ఇంటికి ప్రొద్దున సాయంకాలం వచ్చి ఆయనను ప్రసన్నం చేసుకొని మెప్పుకోసం పక్కదార్లు తొక్కడం అలవాటుగా మారిపోయింది. ఒక్క పని కాదు ఆఖరుకు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫ్యాకల్టీ రాటిఫైకేషన్ నుండి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాటిఫికేషన్, అటానమస్ స్థాయి పొందుటకు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్, అటానమస్ కాలేజీల్లో రిసల్ట్ ఇవ్వడానికి, మళ్లీ కొత్త కోర్సుల అనుమతి కోసం ఇలా ఒక్కొక్క ఫైల్ కి ఒక్కో ధర కట్టి అడ్మిషన్ ల ప్రక్రియ మొదలు అవ్వగానే ప్రస్తుత వీసీ కుటుంబ సభ్యుల సంస్థ అయిన వజ్రా కన్సల్టెన్సీ ద్వారా ప్రముఖ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ల దందా ఒక్కటి కాదు రెండు కాదు దాదాపు 40 ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో కాలెజి కి 5 నుండి 10 చొప్పున సీట్లు ఉచితంగా ఇవ్వాలి లేని యెడల అట్టి కాలేజీల అనుమతి రద్దు అవుతుంది లేదా కాలేజీల పైన లేని పోని చర్యలకు ఆదేశాలు ఇస్తాడు అనే ఒక భయాన్ని కళాశాల యాజమాన్యాలలో కల్పించి , వారుకూడా వీసీ కి ఒక 5 పక్కకు పెడితే మన దందా మనం చేసుకోవచ్చు అని భావించి "తేలుకుట్టిన దొంగల్లా" ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు ఉన్నాయి. దీని ఫలితంగా విద్యార్థులు తల్లిదండ్రులు మోసపోతున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ముగింపులేని అవినీతి చరిత్ర ప్రస్తుత వీసీ ది గత ఓఎస్డీ టూ వీసీ, ఇది ఇలా ఉంటే ప్రస్తుతం రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా ఫిబ్రవరి లోనే కాలేజీల తనిఖీల ప్రక్రియ మొదలు పెట్టాడు కానీ ప్రభుత్వ పెద్దలు కల్పించుకుని ఆపేశారు. మళ్లీ ఇప్పుడు అదే ప్రభుత్వ పెద్దలను తప్పు దోవ పట్టించి కోట్ల రూపాయలు సంపాదించాలని సంకల్పించి కాలేజీల తనిఖీ ప్రక్రియ మొదలు పెట్టాడు. మళ్లీ జె ఎన్ టి యూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ నేనే వస్తున్నాను అని ప్రచారం కూడా సన్నిత వర్గాలలో చర్చలు జరపడం, దానికి గాను ప్రభుత్వం లో ఒక పెద్ద మనిషికి ఐదు కోట్ల రూపాయలు ఇచ్చానని చెప్పుకుంటూ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలను మరియు జె ఎన్ టి యూ ఆచార్యులను బయభ్రాంతులకు ఘురిచేస్తున్నడు ఇటువంటి వ్యక్తులు సభ్య సమాజానికే చేటు విద్యా వ్యవస్థను పూర్తి గా భ్రష్టు పట్టిస్తున్నారు వీరి పైన కటినమైన చర్యలు తీసుకోవాలని 30 రోజు లలో పదవి కాలం ముగిసిన తరువాత ఆయనను ఎవరు ఏమి చేయలేరు అని విర్ర విగితున్నడు దయచేసి రాష్ట్ర సాంకేతిక విద్యను జేఎన్టీయూ, హైదరాబాద్ విశ్వవిద్యలయను కాపాడాల్సింది అని మరియు వీరి పైన శాఖ పరమైన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి ని వేడుకోవడం జరిగింది....

# అన్ని సర్వేలు మోడీ వైపే ఉన్నాయి

### రాహుల్ బాబా మతి పోయి మాట్లాడుతున్నారు

### అవినీతికి అడ్డా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ఆరోపణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్రంలో మరోసారి మోదీ ప్రభంజనాన్ని భరించలేక అన్ని సర్వేలు ఇసారి కేంద్రంలో 400 సీట్లు బిజెపికీ పక్కా అని వెల్లడిస్తుంటే మతిపోయిన రాహుల్ బాబా ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, అవినీతికి మోదీ ఛాంపియన్ అని దయ్యాలు వేదాలు వాళ్ళించినట్లు ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ఆరోపించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇకపోతే మన రేటేంతన్న ముఖ్యమంత్రి రేవంతు కూడా మోదీని అవినీతికి ఛాంపియన్ అనే స్థాయి ఉందా అని, కాంగ్రెస్ వాళ్ళు స్థాయికీ మించిన మాటలు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. అసలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవినీతి గురించి మాట్లాడే అర్హతే లేదని, కాంగ్రెస్ గత 50, 60 ఏళ్ల పాలన మొత్తం అవినీతి మాయం, 2జి స్కామ్, అయినా 3జి స్కామ్ అయినా అది కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని అన్నారు. అలాంటి కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగతంగా కుటుంబం కూడా లేకుండా, దేశాన్నే కుటుంబంగా భావించి ఒక్కరోజు కూడా సెలవు పెట్టకుండా నిరంతరం దేశఅభివృద్ధి, దేశాప్రజలకు సేవాలాందిస్తున్న మోదీని ఇష్టం ఉన్నట్లు మాట్లాడుతుంటే ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఈ విషయంలో తప్పకుండ ఓటుతో బుద్ధి చెప్పడం ఖాయం అని అన్నారు. కాంగ్రెస్ ఈ దేశ విచ్చిన్నన్ని కోరుకుంటుందని అందుకే సిఏఏ అమలు చేయమని, 370 ఆర్టికల్ మల్లి అమలు చేస్తాం అని అంటుందని, మోదీ పాలనలో దేశ సరిహద్దుల్లో ఉన్న సైనికుడు కూడా ధైర్యంగా నిద్రపోతున్నాడు అంటే సమర్ధవంతమైన నాయకుడు ఉంటే పాలన ఏవిదంగా ఉంటాదో చేసి చూపెట్టిండు అని అన్నారు. గడిచిన పదేళ్లలో ఒక్క బాంబు పేలుడు కూడా లేదని, సర్జికల్ స్ట్రైక్ లాంటి సహసమైనా నిర్ణయాలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు. పాకిస్తాన్ నుంచి కమాండర్ అభినందన్ ను తిరిగి సురక్షితంగా భారత్ కీ తీసుకురావడమే అందుకు నిదర్శనం అని అన్నారు. ఇక తెలంగాణలో కాంగ్రెస్ 6 గ్యారంటీల మోసంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, ఎన్నికల సమయంలో అనేక హామీలు, 420 మోసాలు చేసారని, గ్యారంటీలకే దిక్కు లేదు ఇంకా మేనిఫెస్టో గురించి మాట్లాడటమే సిగ్గు చేటు అని అన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, నిరుద్యోగ యువతకు 4000, ఆడపిల్ల పెళ్ళికి తులం బంగారం ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకొని ఈ రోజు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని, రెండు తోడు దొంగలే అని, కాంగ్రెస్ హిందువులకు




వ్యతిరేక పార్టీ అని ఆయన ఆరోపించారు. నిన్న జరిగిన భద్రాద్రి రాములోరి లైవ్ టెలికాస్ట్ ని అడ్డుకోవాలని చూసిందని, కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇవ్వడంతో తోక ముడిచిందని అన్నారు. హైదరాబాద్ లో ఎంఐఎం తో దోస్తీ ఎట్లా కుదిరిందో రేవంత్ సమాధానం చెప్పాలి అన్నారు. రేవంత్ కూడా భయం పట్టుకుందని అందుకే మతిపోయి ఏదేదో మాట్లాడుతున్నాడని, రాజగోపాల్ రెడ్డి హెూమ్ మంత్రి కావాలంటుండు, బట్టి బాట వేరే మొత్తానికి చుస్తే కాంగ్రెస్ లో ఉన్న అగ్రనాయకులే రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చడం ఖాయం అని ఒక్కటే తెలంగాణ ప్రజలు గుర్తుపెట్టుకోవాలని కాంగ్రెస్ కీ ఓటు వేస్తె సోనియా కుటుంబం బాగుపడుతదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ కీ ఓటు వేస్తె కెసిఆర్ కుటుంబం బాగుపడుతది, కానీ నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపికీ ఓటు వేస్తె దేశం బాగుపడుతది, మన కుటుంబం బాగుపడుతదని ఆయన గుర్తు చేశారు. ఈ రోజు మోదీ గ్యారంటీ అంటే మన దేశం మాత్రమే కాదు ప్రపంచ దేశాలు విశ్వసిస్తున్నాయని తెలిపారు. చిట్టచివరి పేదోనికి సంక్షేమ పథకాలు అందించాలని, వారి అభివృద్ధికి సంకల్ప పత్రాన్ని విడుదల చేయడం జరిగిందని, ఈ సంకల్ప పత్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడం జరిగిందని మోదీ గ్యారంటీ అంటే గ్యారంటీగా అమలు చేసే గ్యారెంటీ అని, జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ కుటుంబ అవినీతి పార్టీలను బొంద పెట్టి, వికసిస్తున్న భారతదేశ అభివృద్ధికి బాటలు వేసి ఎన్నో విప్లవత్మక విజయాలు సాధించిన బిజెపి పార్టీకి ఓటు వేసి మీరందరు భాగస్వాములు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి న్యాలం రాజు, బిజెపి నాయకులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియ జేసిన సీనియర్ పాత్రికేయుల బృందం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి






వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కార్యాలయం ఆవరణలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు జన్మదినం సందర్భంగా టీం వీఆర్ఆర్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. అభిమానులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావుని గజమాలతో సత్కరించారు. అనంతరం టీం వీఆర్ఆర్ సభ్యులు భారీ కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి జన్మదిన వేడుకలకు విచ్చేసిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి నాయకుడు, కార్యకర్త అభిమానానికి ఋణపడి ఉంటానని అన్నారు. ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున అభిమానులు, బీజేపీ కార్యకర్తలు, నాయకులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఆదరించండి అభివృద్ధి చేస్తా

### మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ప్రజాసేవ చేయడానికే తాను మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలవడం జరిగిందని ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపుతానని మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మల్లాపూర్ లోని ఐదవ డివిజన్ లో సంక్షేమ సంఘాల నాయకులతో శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన పట్నం సునీత మహేందర్ రెడ్డి సంక్షేమ సంఘాల నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేసుకునే అవకాశాన్ని తనకు కల్పించాలని,ఎన్నికల సమయంలో ఎందరో వచ్చి తప్పుడు వాగ్దానాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తారని అలాంటి వారి మాటలకు ప్రజలు మోసపోవద్దన్నారు. తనపై నమ్మకం ఉంచి భారీ మెజార్టీతో గెలిపిస్తే మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించిన 6 గ్యారంటీలు పాంచ్ న్యాయ పథకాలు అమలు చేస్తామని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీత పేర్కొన్నారు నియోజకవర్గ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి బాలనగర్ ఫతేనగర్ డివిజన్ల లో కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, స్థానిక నాయకులు కార్యకర్తలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలను గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన కేసులు పెట్టిన అదరక బెదరక పార్టీ విజయానికి కృషి చేశారని అలాంటి వారిని పార్టీ తప్పక గుర్తిస్తుందన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు దళిత బంధు రైతు నేస్తం ఒంటి పథకాలలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని సునీత విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకువెళ్లి పార్టీ పట్ల సానుకూలత పెంచాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారు మాత్రమే ఉండాలని గ్రూపులతో తగాదాలతో పార్టీ పరువును దిగజార్చవద్దనీ హెచ్చరించారు. కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఘనమైన చరిత్ర ఉందని ఆ పార్టీ కార్యకర్తగా ఉండటం గొప్పగా భావిస్తాను అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో 350 నుంచి 400 సీట్లు గెలిచి కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు అన్ని కులాలను అన్ని మతాలను కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుంటుందన్నారు. దేశ ప్రజలను బిజెపి అన్ని రకాలుగా మోసం చేసిందన్నారు గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేసిందన్నారు పార్టీలో ఎన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరినీ కలుపుకొని పోతామన్నారు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ రావాలని అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని రమేష్ కార్యకర్తలను ప్రజలను గట్టిగా కోరారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఏ, బి బ్లాక్ అధ్యక్షులు తూమువేణు, నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 22 నుంచి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్

బిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ఈనెల 22 నుంచి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు సిద్ధ రాము తెలిపారు. మూడు రోజులపాటు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈనెల 24 లక్ష్మీ



వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నర్సరీలలో అన్ని రకాల మొక్కలు పెంచాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

నర్సరీలలో అన్ని రకాల మొక్కలు పెంచాలని మండల అభివృద్ధి అధి కారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలోని రాగట్లపల్లి గ్రామంలో గల నర్సరీని



ఆయన పరిశీలించారు. అక్కడ పెంచుతున్న మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. ఆయన వెంట ఉపాధి హామీ పథకం ఏపీవో రాధిక గ్రామపంచాయతీ ఈవో సిబ్బంది పాల్గొన్నారు

TIMES OF VARTHA (21-04-24)f_times of varha main (13-2).qxd 4/21/2024 7:04 AM Page 8



# కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసం పోయాం..
# ఇప్పుడు గోస పడుతున్నాం... అంటున్న ప్రజలు



వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్

టైమ్స్‌ఆఫ్ వార్త–ఉమ్మడి వరంగల్ జిల్లా:

కాంగ్రెస్ కు ఓటు వేసి మోసం పోయాం.. ఇప్పుడు గోస పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి జిల్లా, రేగొండ మండలం, గోరు కొత్తపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రోడ్ షో లో పాల్గొని, ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యిందన్నారు. భూపాలపల్లి రైల్వేలైన్ తీసుకొస్తానని, రేగొండ మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు వ్యవసాయం అధికంగా చేస్తున్న ఈ ప్రాంత రైతన్నల కోసం కొరకు కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. పాండవుల గుట్టను టూరిజం కింద అభివృద్ధి చేస్తాను. హన్మకొండ మడికోండలో గల ఐ.టీ హాబ్ ని విస్తరించి అనేక ఐటీ కంపెనీలు వచ్చే విధంగా కృషి చేస్తాను. కొడకండ్ల మండలంలో మినీ టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు పనులు పూర్తి చేయించి అనేక పెట్టుబడులు పెట్టి కంపెనీలు తీసుకొని వచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తాని ఆయన తెలిపారు. వరంగల్ పార్లమెంట్ లో గెలిచేది బిజెపి కావున మీరందరూ నన్ను ఆశీర్వదించి కమలం పువ్వుకి ఓటు వేయాలని కోరారు. భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం, కొడవటంచ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీజేపీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నిషిదర్ రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ మురళీ గౌడ్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు విజయ రామారావు, అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి, కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ప్రదీప్ రావు, వరంగల్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గంట రవి కుమార్, రావు పద్మ, పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి..

### శేరిలింగంపల్లి నియోజకవర్గ బాధ్యత మేము తీసుకుంటాం....

### కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరు : జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ నందు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న శేరిలింగంపల్లి అబజర్వర్,టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, నియోజకవర్గ నాయకులు టి.కృష్ణ రఘునాథ్ యాదవ్ ,ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి తనయుడు ఆర్యన్ రెడ్డి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు, అధ్యక్షులు, యువకులు, మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలకు కోరారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఐ ఇంద్రసేనారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – చంద్రుగొండ



చంద్రుగొండ మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను శనివారం జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఏ ఇంద్రసేనారెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. మండల పరిధిలోని పోకలగూడెం, బెండలపాడు, గుర్రాయిగూడెం, చంద్రుగొండలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతులను పరిశీలించడం జరిగిందన్నారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక, కార్యక్రమాలకు పాల్పడే వారిని ముందుగానే గుర్తించి వారిని అదుపులో తీసుకొవడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు సైతం ఎన్నికలు ప్రశాంతత వాతావరణంలో జరిగేలా పోలీస్ వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ మెడలోని బంగారు గొలుసు అపహరణ

### ఆరు బయట నిద్రిస్తుండగా జరిగిన ఘటన

### డాగ్ స్క్వాడ్ తో పోలీసులు తనిఖీలు



టైమ్స్ ఆఫ్ వార్త – చంద్రుగొండ

ఆరు బయట నిద్రిస్తున్న మహిళా మెడలో నుంచి బంగారు గొలుసు అపహరణ గురైన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది... బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మహబూబాబాద్ జిల్లా మన్నెగూడెం గ్రామానికి చెందిన బానోత్ రంగమ్మ, అతని భర్త రాములు, ఇద్దరు కలిసి తన పుట్టింలు అయినా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలోని తేజవత్ లక్ష్మణ్ ఇంటికి వచ్చారు. శుక్రవారం అందరూ కలిసి రాత్రి భోజనం చేసారు. ఎండాకాలం కావడంతో అందరూ కలిసి ఆరుబయట పడుకున్నారు. శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి రంగమ్మ మెడలో ఉన్న బంగారు తాళిబొట్టును కట్ చేసి అపహరించుకొని వెళ్ళాడు. ముందుగా ఒకపక్క కట్ చేసి గొలుసు రాకపోవడంతో రెండు ముక్కలు చేసి ఒక మొక్కను ఎత్తుకొని వెళ్ళాడు. వెంటనే నిద్రలో నుంచి మేల్కొన్న ఆమె అతనిని కేకలు వేయడంతో అక్కడి నుంచి దొంగ పారిపోయాడు. వెంటనే వందకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. బాధితురాలు ఇచ్చిన పిర్యాదు మేరకు జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఏ ఇంద్రసేనారెడ్డి, చంద్రుగొండ సబ్ ఇన్స్పెక్టర్ మాచినేని రవి, బెండలపాడు వెళ్లి ఘటన జరిగిన ప్రదేశాన్ని డాగ్ స్క్వాడ్ బృందం ద్వారా రంగంలోకి దిగి క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టారు.



## మండలంలో క్షేత్రస్థాయి పర్యటన చేసిన ఎంపీడీవో

టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్



బిక్కనూర్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మండలంలోని రాగట్లపల్లి, సిద్ధ రామేశ్వర్ నగర్, బస్వాపూర్ గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. గ్రామంలోని నర్సరీలు, ప్రభుత్వ పాఠశాలలో, పారిశుద్ధ పనులను ఆయన పరిశీలించారు. ఒకవైపు విపరీతమైన ఎండలు మరొకవైపు వర్షాలు కురవడంతో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని గ్రామపంచాయతీఅధికారులను సూచించారు. సిద్ధ రామేశ్వర్ నగర్ లో తానే స్వయంగా మంచినీటి ట్యాంక్ ఎక్కి పరిశీలించడం గమనార్హం.

## నిద్రిస్తున్న ఇంట్లో చోరీ...
## 4తులాల బంగారం,నగదు అపహరణ..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి







గాలివానకు కరెంట్ పోవడంతో తలుపులు బార్లా తెరిచి పడుకున్న ఇంట్లో నుండి బంగారం,వెండితో పాటు నగదును దోచుకెళ్లిన సంఘటన ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామంలో చోటుచేసుకుంది.ఘటన స్థలాన్ని ఎడపల్లి పోలీసులతో పాటు క్లూస్ టీం సిబ్బంది పరిశీలించి ఆధారాలు సేకరించారు. జానకం పేట్ గ్రామంలోని చిన్న హనుమాన్ ఆలయం సమీపంలో గల నీలం లింగం అనే వ్యక్తి కుటుంబీకులతో కలిసి ఇంటి తలుపులు తెరిచి నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు.గాలివానకు గ్రామంలో కరెంట్ పోవడంతో ఉక్కపోత భరించలేక తలుపులు తెరిచి ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబీకులపై నుండి గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అర్థరాత్రి ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న బీరువాలను ధ్వంసం చేసి దొంగలు 4తులాల బంగారం, పదితులాల వెండితో పాటు ఇంట్లో ఉన్న 30వేల నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్టు బాదితులు వెల్లడించిచారు. విషయం తెలుసు కున్న ఎడపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. క్లూస్ టీం సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించి వేలిముద్రలతో పాటు పలు ఆధారాలను సేకరించారు.

## హస్తం గుర్తుకే ఓటేద్దాం..
## కాంగ్రెస్ పార్టీనే గెలిపిద్దాం..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు సంజీవ రెడ్డి, బి.కృష్ణ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ మరియు బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు...

పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అట్టహాసంగా నిర్వహించు రోడ్ షో, కార్నర్ మీటింగ్ సందర్భంగా రాచకొండ సిపి డాక్టర్ తరుణ్ జోషి, భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర, పార్టీ ముఖ్య నాయకులు రూట్ మ్యాప్ పెయింటింగ్ ఏర్పాటు పై చర్చిస్తున్న దృశ్యం.

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 21-04-2024










- గుట్కాతో బుగ్గిపాలవుతున్న పేదల జీవితాలు..
- రాత్రి వేళల్లో దుకాణాలకు సరఫరా..
- మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం..


# గుట్టుగా గుట్కా దందా...!



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

ప్రాణాంతకంగా మారిన గుట్కా, పాన్ మసాలాల విక్రయాలను కేంద్ర ప్రభుత్వం నిషేధించినప్పటికీ, గుట్టుచప్పుడు కాకుండా గుట్కా దందా కొనసాగుతుంది. రాత్రి వేళల్లో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. నిర్ణీత ధరకు విక్రయించాల్సి ఉండగా రెండింతలకు అదనంగా వ్యాపారులు విక్రయిస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత శాఖ అధికారులు మామూళ్ల మత్తులో తూగుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. బోధన్ డివిజన్ కు పొరుగున ఉన్న మహారాష్ట్ర,కర్ణాటక నుండి చెక్ పోస్టుల మీదుగా బోధన్ కేంద్రంలోని రెంజల్ బేస్, రాకాసి పేట్,శక్కర్ నగర్ ప్రాంతాలకు సరఫరా జరుగు తున్నాయి. చెక్ పోస్ట్ ల వద్ద అధికారులు తనిఖీలలో నిర్లక్ష్యం వహించడంతో గుట్కా సరఫరా యద్దేచ్ఛగా కొనసాగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో గుట్కా,పాన్ మసాలా బ్లాక్ మార్కెట్ లో నిత్యం రూ. 9 లక్షలకు పైగా అమ్మకాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు గుట్కా విక్రయాలను అరికట్టాల్సి ఉన్నప్పటికి వారు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వస్తున్నాయి.గుట్కా,పాన్ మసాలా లాంటి పొగాకు ఉత్పత్తులు క్యాన్సర్‌తో పాటు పలు రకాల ప్రాణాంతక రోగాల కు కారణమవుతున్నాయన్న ఉద్దేశంతో ప్రభుత్వం వీటి విక్రయాలను నిషేధించింది. గుట్కా, పాన్ మసాలాకు అలవాటుపడ్డ వారి బలహీనతలను ఆసరాగా చేసుకొన్న వ్యాపారులు అసలు ధర కంటే రెండు, మూడు రేట్లు అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. గుట్కా దందా బోధన్ డివిజన్ లోని మండల కేంద్రాలు, గ్రామాల్లోని పాన్ షాపులకు సరఫరా అవుతోంది. ఎడపల్లి, సాలూర, రెంజల్, నవిపేట్, కోటగిరి మండలాల్లో నిల్వ చేస్తూ గ్రామాలకు ఆటోలు, మోటర్ సైకిళ్లపై అతి రహస్యంగా చేరవేస్తున్నారు. పాన్ షాపుల్లో గుట్కాలను బయటవారి కంట పడనీయకుండా రహస్యంగా విక్రయిస్తున్నారని సమాచారం. గతంలో రూ. 1.50 ధర ఉన్న గుట్కా ప్రస్తుతం రూ.5, రూ.3 ఉన్న గుట్కా ప్యాకెట్ ను ప్రస్తుతం రూ. 8, రూ. 4 విలువ గల గుట్కా రూ. 10 విక్రయిస్తున్నారు. గుట్కా కు అలవాటు పడిన వారు ధర ఎక్కువైనా కొనుగోలు చేస్తున్నారు. దీన్ని అసరాగా చేసుకొని హోల్సేల్ వ్యాపారులు, పాన్ షాపుల యజమానులు యథేచ్ఛగా దోచుకొంటున్నారు. గుట్కా విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్న, సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా యువత గుట్కా వ్యసనానికి అలవాటు పడి తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు.వాటిలో ఉండే పలు రకాల రసాయనాల ప్రభావంతో క్యాన్సర్ తో పాటు ఇతర ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుట్కా విక్రయాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.






## రాష్ట్ర ప్రభుత్వానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అన్ని విధాలా సహకరిస్తుంది

**ప్రభుత్వ ఆదేశాల అనుసరించి అన్నదాతల ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం**

**క్లస్టర్ మిల్లింగ్ రైస్ ను ప్రభుత్వ టార్గెట్లను అధిగమించి సరఫరా చేస్తాం**

**ముఖ్యమంత్రి రోడ్ షోను విజయవంతం చేస్తాం**

**రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంప నాగేందర్**

**యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మార్తా వెంకటేశం**





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ అన్ని విధాలా సహకరిస్తుందని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కంప నాగేందర్, యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మార్తా వెంకటేశం తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి ఆదివారం భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా ఆయన భువనగిరి పట్టణ పురోహితుల్లో అభ్యర్థి గెలుపు కోసం నిర్వహించు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొనడంతో హర్షనీయమని వారన్నారు. ప్రతి సీజన్లో ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ల అనుసరించి రైతులు పండించిన వారి ధాన్యాలను తమ మిల్లర్స్ కొనుగోలు చేసేందుకు కృషి చేస్తుందని వారు తెలిపారు. అంతేగాక క్లస్టర్ మిల్లింగ్ రైస్ ను కూడా ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రతి మిల్క్ ఇచ్చిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేసి బియ్యం అందించనున్నామని వారు వివరించారు. నాలుగు దశాబ్దాలు అనంతరం భువనగిరి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించేందుకు తమవంతు కృషి చేశామని అన్నారు. అంతేగాక ప్రతి రైస్ మిల్లర్ యాజమాన్యం ప్రభుత్వం జారీ చేస్తున్న ఆదేశాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువకుడని, మిల్లర్లకు ఎటువంటి సమస్యలు ఎదురైన రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తమ అసోసియేషన్ ద్వారా తీసుకెళ్లి పరిష్కరించుకుంటామని వారు అన్నారు జిల్లా అధికారులైన సివిల్ సప్లై అధికారులు కానీ, డిపో మేనేజర్ సంబంధిత అధికారులు వారి సలహాలు మేరకు తాము నడుచుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఏకగ్రీవంగా వచ్చే మూడు సంవత్సరాల కోసం కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. కొత్త అసోసియేషన్ కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రతి సమస్యను రైతాంగంతో జిల్లా అధికారులతో కూర్చుని సమగ్రంగా చర్చించి జిల్లా సివిల్ సప్లై అధికారుల, సివిల్ సప్లై డిఎం ఆదేశాల మేరకు నడుచుకుంటామని వారు హామీ ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రావడం ఆయన పార్టీ అభ్యర్థి కోసం రోడ్ షోలో పాల్గొనడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మంచి కంటి భాస్కర్ నూనె వెంకటేశ్వర్లు, జిల్లా వెంకటరమణ, సహాయ కార్యదర్శి గంప బాలచందర్, మిట్టపల్లి నగేష్, సోమ నరసయ్య, బద్దం జంగారెడ్డి ,అసోసియేషన్ సభ్యులుగా సాగర్ జూలూరు రామ్మోహన్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, అందెల హరీష్ యాదవ్, మదన్ శెట్టి సాయిబాబా, ఇల్లందుల మహేష్ గౌడ్, చందా దీక్షిత్, చింతల ప్రశాంత్ లో తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఖర్చులు పక్కాగా నమోదు చేయాలి


**ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా**

టైమ్స్ఆఫ్ వార్త: వరంగల్ జిల్లా:



ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ వరంగల్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఖర్చుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా అధికారులను ఆదేశించారు. వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని ఏ.ఆర్.ఓ. కార్యాలయాన్ని వ్యయ పరిశీలకులు సందర్శించి, ఆర్డీవో సిద్దం దత్తుతో కలసి ఎన్నికల వ్యయ నమోదు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలు అన్నింటిని వీడియో సర్వేయలెన్స్ టీం సభ్యులు రికార్డింగ్ వీడియో పరిశీలించి, వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులతో సమన్వయం చేసుకోని షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ లో తప్పకుండా నమోదు చేసి, పూర్తి వివరాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలన్నారు. వరంగల్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, వీ.ఎస్.టి, వీ.వీ.టిలు ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. అంతకుముందు వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా వర్ధన్నపేట మండలంలోని డిసి తండా చెక్ పోస్టును ఆకస్మికంగా సందర్శించి స్టాటిక్ సర్వేలేన్స్ టీం రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. ప్రలోభాలకు గురి చేసే చర్యలను అరికట్టేందుకు నిత్యం గట్టి నిఘా ఉంచాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగ నారాయణ, అకౌంట్ టీంలు, ఎస్.ఎస్.టి బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చేరికల్లో దూకుడు పెంచిన బీజేపీ



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

పార్లమెంట్ ఎన్నికల వేళ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బీజేపీలోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 11వ డివిజన్ నుంచి సిలువేరు మహేష్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వర్ రావు, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజకుమార్, పట్టణ మాజీ అధ్యక్షులు కొండేటి సత్యం ఆధ్వర్యంలో పట్టణ యువకులు బీజేపీలో చేరగా వారికి కండువాకప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో నాయిని రాజు, కుదురుపాక ప్రసాద్, ఎడ్ల రాహుల్, బేతి మధు, జక్కుల కుమార్, భూమా శేఖర్, భూమా రవితేజ, రామగిరి ఈశ్వరచారి, రామగిరి రమేష్, కోలా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్ర మంలో వర్ధన్నపేట మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఐత రవి, మాజీ మార్కెట్ బోర్డు మెంబర్ గుడ్ల సుభాష్, రాయిని నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

TIMES OF VARTHA (21-04-24)f_times of varha main (13-2).qxd 4/21/2024 7:04 AM Page 10



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 21-04-2024



# షాపింగ్ మాల్ యాజమాన్యం అగ్నిప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలి

## వ్యవసాయశాఖ ఏ.డీ.సురేష్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



పట్టణ ప్రజలతోపాటు, సినిమాహాల్, షాపింగ్ మాల్ యాజమానులు తప్పకుండా అగ్ని ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ ఏడీ సురేష్ కుమార్ తెలిపారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో శనివారం నిర్వహించిన అగ్నిమాపక ముగింపు వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అగ్నిప్రమాద నివారణ చర్యలు తీసుకోవడంతో పాటు దేశ సంపదను కాపాడటంలో తమవంతు ప్రాతను అందరికి తెలుపుతూ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, శ్రీధర్ ఐసీడీఎస్ సిబ్బంది, అగ్నిమాపకశాఖ అధికారి భద్రయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలును పూర్తిచేయాలి

## అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, వర్షాలు పడుతున్న దృశ్య తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు కొనుగోలు కేంద్ర నిర్వహకులకు అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, తదితర కొనుగోలు సెంటర్లను ఆమె పరిశీలించి, రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రంలో వర్షాలు పడుతన్నందున్న ధాన్యం తడువకుండా టార్పలిన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, అధికారులు తదితరలు పాల్గొన్నారు.


# తొగర్రాయి విద్యార్థుల జయభేరి

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



శుక్రవారం విడుదలైన గురుకుల్ సెట్ ఫలితాలలో తొగర్రాయ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 9మంది గురుకుల ప్రవేశాలు పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గురుకుల ప్రవేశాలు పొందిన సహస్ర, ప్రమిత, సాత్విక, మానస్విత, వాగ్దేవి, రూపశ్రీ, నిఖిత, సంజన, వరుణ్ లను ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు ప్రవేశాలు పొందడంలో వారికి స్టడీ మెటీరియల్ అందించిన మాజీ సర్పంచ్ ఓడేటి తిరుపతి రెడ్డికి విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలకుర్తి మల్లయ్య, ఉపాధ్యాయులు వడ్డేపల్లి పద్మశ్రీ, మాతరసి రమాదేవి, ఈదుల వీరస్వామి, ఓదెల నీరజ, విష్ణువర్ధన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఖైదీ కడుపులో మేకులు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తీవ్ర కడుపు నొపితో బాధపడుతున్న ఖైదీకి ఆపరేషన్ చేసి మేకులు వైద్యులు బయటికి తీశారు. చర్లపల్లి జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీ మహ్మద్ షేక్ కడుపు నొప్పితో బాధపడుతుండగా జైలు సిబ్బంది శనివారం గాంధీ ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. ఆస్పత్రి వైద్యులు ఖైదీకి స్కాన్ చేయగా మేకుల విషయం బయటపడింది. వెంటనే ఆపరేషన్ చేసిన వైద్యులు కడుపులో ఉన్న మేకులను బయటికి తీశారు. ఖైదీ కడుపులో ఉన్న మొత్తం 9 మేకులను బయటికి తీశారు.

# మళ్లీ ఊచకోత

## హెడ్, అభిషేక్, షాబాజ్ విధ్వంసం

## క్యాపిటల్స్‌పై సన్‌రైజర్స్ ఘన విజయం

## హైదరాబాద్ 266/7, ఢిల్లీ 199/10



న్యూఢిల్లీ : సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఎదురులేదు. భారీ స్కోర్ల మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై 67 పరుగుల తేడాతో గెలుపొందిన సన్‌రైజర్స్ హైదరాబాద్ సీజన్లో ఐదో విజయంతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది. ధనాధన్ దంచుడు మంత్రతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ రికార్డు 266/7 పరుగులు చేసింది. ఓపెనర్లు ట్రావిశ్ హెడ్ (89, 32 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (46, 12 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్స్‌లు), షాబాజ్ అహ్మద్ (59 నాటౌట్, 29 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) అదరగొట్టారు. రికార్డు ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ 19.1 ఓవర్లలో 199 పరుగులకు కుప్పకూలింది. జేక్ ఫ్రేసర్ (65, 18 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్స్‌లు), అభిషేక్ పోరెల్ (42, 22 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), రిషబ్ పంత్ (44, 35 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) పోరాడినా ఫలితం దక్కలేదు. సన్‌రైజర్స్ పేసర్ నటరాజన్ (4/19)తో సూపర్ ప్రదర్శన చేశాడు. ట్రావిశ్ హెడ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

హైలైట్స్ తరహా ఇన్నింగ్స్ : టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన సన్‌రైజర్స్‌కు ఓపెనర్లు కలల ఆరంభం అందించారు. ట్రావిశ్ హెడ్ (89), అభిషేక్ శర్మ (46) తొలి వికెట్‌కు 6.2 ఓవర్లలోనే 131 పరుగులు జోడించారు. ఆరు సిక్సర్లు, 2 ఫోర్లతో అభిషేక్ రికార్డు అర్ధ సెంచరీ ముంగిట నిలిచాడు. కానీ కుల్దీప్ మాయకు వికెట్ కోల్పోయాడు. ట్రావిశ్ హెడ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఏడు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 16 బంతుల్లోనే అర్ధ సెంచరీ బాదిన హెడ్..పవర్‌ప్లేలో విధ్వంసానికి సరికొత్త నిర్వచనం ఇచ్చాడు. ఓపెనర్ల విధ్వంసంతో సన్‌రైజర్స్ రికార్డు స్కోరుకు గట్టి పునాది వేసుకుంది. అరాచక హిట్టింగ్‌తో దూసుకెళ్తున్న సన్‌రైజర్స్‌కు కుల్దీప్ యాదవ్ బ్రేక్ వేశాడు. అభిషేక్, హెడ్, మార్‌క్రామ్, నీతీశ్ కుమార్ వికెట్లతో క్యాపిటల్స్‌కు ఊరట అందించాడు. ఒకే ఓవర్లో అభిషేక్, మార్‌క్రామ్‌ను కుల్దీప్ అవుట్ చేయగా.. హెడ్, క్లాసెన్‌లు సైతం వరుస బంతుల్లోనే నిష్క్రమించారు. దీంతో మిడిల్ ఓవర్లలో సన్‌రైజర్స్ రన్‌రేట్ కాస్త తగ్గింది. అయినా, నితీశ్ కుమార్ (37)తో కలిసి షాబాజ్ అహ్మద్ (59 నాటౌట్) కీలక భాగస్వామ్యం నమోదు చేశాడు. రెండు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 28 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించిన షాబాజ్ డెత్ ఓవర్లలో చెలరేగాడు. అబ్దుల్ సమద్ సైతం తోడవటంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 266 పరుగులు చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో అక్షర్ పటేల్ (1/29) ఆకట్టుకున్నాడు.

### పవర్‌ఫుల్ ప్లే

టాస్ నెగ్గి తొలుత సన్‌రైజర్స్‌కు బ్యాటింగ్ అప్పగించి ఢిల్లీ క్యాపిటల్స్ వ్యూహాత్మక తప్పిదం చేసింది. ట్రావిశ్ హెడ్ (89), అభిషేక్ శర్మ (46) తొలి ఆరు ఓవర్లలోనే ఊచకోత కోశారు. పవర్‌ప్లేలో ప్రపంచ రికార్డులు బద్దలుకొట్టారు. నోకియా, లలిత్ యాదవ్, కుల్దీప్, ముకేశ్ కుమార్, ఖలీల్‌లను ఉతికారేసిన ఓపెనర్లు టీ20 క్రికెట్ చరిత్రలోనే పవర్‌ప్లేలో (125/0) అత్యధిక స్కోరు చేశారు. తొలి రెండు ఓవర్లలో అభిషేక్ రెండు బౌండరీలతో మెరువగా.. హెడ్ విరుచుకుపడ్డాడు. మూడు సిక్స్‌లు, మూడు ఫోర్లతో విధ్వంసం చేశాడు. నోకియా వేసిన నాల్గో ఓవర్లో నాలుగు ఫోర్లు, ఓ సిక్సర్ బాదిన హెడ్ క్యాపిటల్స్ బౌలర్లలో భయం పుట్టించాడు. బంతి కుల్దీప్‌కు అందించినా ఎటువంటి ఉపయోగం లేకపోయింది. కుల్దీప్‌పై అభిషేక్ మూడు సిక్సర్లు బాదగా.. అంతకుముందే రెండు సిక్సర్లు కొట్టాడు. ముకేశ్ కుమార్‌ను హెడ్ వదల్లేదు. నాలుగు ఫోర్లు, ఓ సిక్సర్‌తో దంచికొట్టాడు. పవర్‌ప్లేలో హెడ్ 26 బంతుల్లో 84 పరుగులు చేయగా.. అభిషేక్ 10 బంతుల్లో 40 పరుగులు పిండుకున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ 50 మార్క్‌ను 16 బంతుల్లోనే చేరుకోగా.. ట్రావిశ్ హెడ్ సైతం 16 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. 4.6 ఓవర్లలోనే 100 పరుగులు చేసిన సన్‌రైజర్స్ టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా మూడెంకల స్కోరు చేసిన జట్టుగా నిలిచింది. తొలి ఆరు ఓవర్లలో 20.68 రన్‌రేట్‌తో చెలరేగిన హెడ్, అభిషేక్ సన్‌రైజర్స్ ఊచకోతను కొనసాగించారు.

# హంససేవపై గ్రామ బలిహరణము



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

గ్రేటర్ వరంగల్ మహానగరం 42వ డివిజన్ రంగశాయిపేటలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో నాలుగవ రోజు శనివారం ఉదయము హంససేవపై గ్రామ బలిహారణము కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం దేవాలయం నుండి పెద్ద అయ్యగారి ఇంటి వరకు, పెరికవాడ మీదుగా గురూజు దగ్గర హనుమాన్ గాంధీ విగ్రహం, కటికవాడ, కురుమవాడ మీదుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకటరమణ నరసింహశాస్త్రి, ఆలయ ప్రధాన పూజారి తిరుమల శ్రీధర్ ఆచార్యులు వద్దిరాజు ప్రశాంత్ బోలుగొడ్డు అనిల్, పాలకుర్తి రవళి సుమన్, బొల్లెపల్లి సరిత సుదర్శన్, విలాసాగరం శ్రీను, చిన్న సోమ మనోహర్, శంకేసి అనిల్, కురుమ కరసేవకులు జిగిరి పూర్ణ చందర్, మండల రాంబాబు, బండ సాంబయ్య, బుర్రి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అహంకారంతోనే బిఆర్ఎస్ ఓటమి

(మొదటి పేజీ తరువాయి)..

గుత్తా వ్యాఖ్యలకు జగదీష్ కౌంటర్
శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వ్యాఖ్యలకు మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. గుత్తా చాలా అనుభవశాలి అని పొగుడుతూనే ఇప్పుడు మాట్లాడిన విషయాలు అసెంబ్లీ ఎన్నికల ముందు తీసుకువస్తే బాగుండేదని సలహా ఇచ్చారు. సుఖేందర్‌రెడ్డి తనను ఉద్దేశించి ప్రత్యక్షంగా మాట్లాడారని అనుకోవడం లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత గుత్తా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు.

# నాగార్జున సాగర్‌లో అత్యవసర పంపింగ్



(మొదటి పేజీ తరువాయి)..

వివరించారు. ఈ ఏడాది నగరానికి సరఫరా చేసే సామర్థ్యం 2600 ఎంఎల్డీలకు పెంచామని, గతేడాదితో పోలిస్తే ఈసారి 175 ఎంఎల్డీల అదనపు నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. ఈనెల 10 నుంచి ఉస్మాన్‌సాగర్ నుంచి 5 ఎంఎల్డీలు, 15 నుంచి హిమాయత్ సాగర్ నుంచి అదనంగా 7 ఎంజీడీల (30 ఎంఎల్డీలు) నీటిని సరఫరా చేస్తున్నామని, వచ్చే నెల 15 నుంచి మరో 30 ఎంఎల్డీల అదనపు నీటిని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం.సత్యనారాయణ, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, ప్రాజెక్టు డైరెక్టర్-2 సుదర్శన్, ట్రాన్స్‌మిషన్ సీజీఎం దశరథ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 23న కేయూలో జరిగే సదస్సును జయప్రదం చేయండి

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ


టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



పాఠ్యపుస్తకాల్లో అశాస్త్రీయ భావజాలాన్ని పెంపొందించే నూతన జాతీయ విద్యావిధానం 2020ని రద్దు చేయాలని కోరుతూ, కాకతీయ యూనివర్సిటీలో ఏప్రిల్ 23న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కామర్స్ సెమినార్ హాల్ ఉదయం 10:30 గంటలకు సదస్సు జరుగుతుందని, ఈ సదస్సుకు విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు హాజరై జయప్రదం చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయకరెడ్డి, ఓయూ ప్రొఫెసర్ పద్మజాషా తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. దేశంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు వలన జరిగే పర్యవసనాలు ఈ సదస్సులో చర్చించి, భవిష్యత్ పోరాట కార్యాచరణను ప్రకటించడం జరుగుతుందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. ఏఐఎస్ఎఫ్, పి.డి.ఎస్.యు ఎస్.ఎఫ్.ఐ, యు.ఎస్.ఎఫ్.ఐ, బి.ఎస్.ఎఫ్, ఏ.బి. ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి, రహెమాన్, బి.నరసింహారావు, భాషబోయిన సంతోష్, మాలోత్ రాజేష్, శివకుమార్, సాయికిరణ్, పృధ్విరాజ్, జస్వంత్, పరిమళ, వేల్పుల చరణ్, మచ్చ పవన్ కళ్యాణ్, నరేందర్, బండారి పృథ్వీరాజ్, అనూష, కావేరి, మమత, లక్ష్మి, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ఇందిరమ్మ అడ్డా...

(మొదటి పేజీ తరువాయి)..



నల్లధనాన్ని తెచ్చి పేదల ఖాతాల్లో 15లక్షలు వేస్తా అని వేయలేదన్నారు. పేదలకు అండగా నిలిచేది మూడు రంగుల జెండా అన్నారు. ముదిరాజ్ బిడ్డను గెలిపించుకోవాల్సిన బాధ్యత ముదిరాజ్ లదేనన్నారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాలను ముంచి వేల కోట్లు సంపాదించి నేడు బీఆర్ఎస్ టికెట్ తెచ్చుకున్న వెంకట్రామిరెడ్డి ఏ ఊరు వ్యక్తి అని అన్నారు. కేసీఆర్ కు బువ్వ లేనప్పుడు బువ్వ పెట్టింది మదన్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మోడీని చూశాం.. గల్లీలో కేడీని చూశామన్నారు. 20ఏండ్లు బీఆర్ఎస్, బీజేపీకి వేశారు.. ఇప్పుడు బీసీ బిడ్డకు ఓటేసి నీలం మధును గెలిపించాలన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066